**ఎవరైనా లాఠీ ఉపయోగించాల్సి వస్తుంది**

ప్రముఖ గాయని మంగ్లీ జన్మదిన వేడుకల్లో పోలీసులు విదేశీ మద్యం గుర్తించిన విషయం విదితమే. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల సమీపంలోని ఓ రిసార్టులో మంగళవారం రాత్రి జరిగిన విందుపై పోలీసులు దాడి చేసి, విదేశీ మద్యం సీసాలతో పాటు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి మంగ్లీతో సహా నలుగురిపై కేసు నమోదు చేశారు. ఈ నేపథ్యంలో, మత్తు పదార్థాల వినియోగంపై తెలంగాణ పోలీసులు..

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

**డబ్ల్యూటీసీ ఫైనల్...**

లండన్‌లోని చారిత్రాత్మక లార్డ్స్ క్రికెట్ మైదానంలో ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జట్ల మధ్య జరుగుతున్న ఐసీసీ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా టాస్ గెలిచాడు. టాస్ గెలిచి ఆస్ట్రేలియాను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. టాస్ గెలిచిన అనంతరం దక్షిణాఫ్రికా కెప్టెన్ టెంబా బవుమా మాట్లాడుతూ...చేశామని భావిస్తున్నాను.

సూర్యాపేట | గురువారం | 12-06-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:92 | పేజీలు: 4 | వెల: రూ.1/-




### ఆస్తి రిజిస్ట్రేషన్ యాజమాన్యానికి
## గ్యారెంటీ కాదు


- యాజమాన్యానికి పూర్తిస్థాయి పత్రాలు తప్పనిసరని స్పష్టీకరణ
- ఆస్తి వివాదాల్లో చట్టపరమైన పరిష్కారానిదే తుది మాటన్న ధర్మాసనం
- రియల్ ఎస్టేట్, న్యాయ రంగాలపై తీర్పు ప్రభావం

న్యూఢిల్లీ,జూన్11,(నిజం చెపుతాం) ఆస్తుల విషయంలో కేవలం రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నంత మాత్రాన పూర్తి యాజమాన్య హక్కులు లభించినట్లు కాదని సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఆస్తి యజమానులు, న్యాయ నిపుణులు, రియల్ ఎస్టేట్ రంగంపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. రిజిస్ట్రేషన్ అనేది ప్రక్రియలో ఒక భాగం మాత్రమేనని, చట్టపరమైన యాజమాన్యానికి అది సమానం కాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

### ప్రధాని మోదీని కలిసే వారికి ఆర్టీ-
## పీసీఆర్ పరీక్ష తప్పనిసరి

**- కేరళలో అత్యధికంగా 2,223 యాక్టివ్ కేసులు**

- దేశంలో మళ్లీ పెరుగుతున్న కరోనా కేసులు
- 7 వేలు దాటిన యాక్టివ్ కేసుల సంఖ్య
- ప్రధాని మోదీని కలిసే వారికి ఆర్టీ-పీసీఆర్ పరీక్ష తప్పనిసరి
- గడిచిన 24 గంటల్లో 306 కొత్త కేసులు నమోదు



న్యూఢిల్లీ,జూన్11,(నిజం చెపుతాం) దేశంలో కరోనా వైరస్ వ్యాప్తి మరోసారి ఆందోళన కలిగిస్తోంది. పాజిటివ్ కేసుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండటంతో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ నేపథ్యంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసే మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర ప్రముఖులు తప్పనిసరిగా ఆర్టీపీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.తాజాగా నమోదవుతున్న కేసులతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 7 వేలు దాటింది. బుధవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 306 కొత్త కరోనా కేసులు వెలుగుచూశాయి.



### రాష్ట్రానికి కేసీఆర్ కుటుంబమే
## ప్రధాన శత్రువు..

**ను ఉన్నంత కాలం కాంగ్రెస్‌లోకి కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదు**

- మంత్రివర్గ విస్తరణ, శాఖల కేటాయింపుపై ఢిల్లీలో చర్చ జరగలేదు
- రెండు రోజుల్లో కాళేశ్వరం డాక్యుమెంట్లు బయటపెడతామని వెల్లడి
- తెలంగాణ ప్రాజెక్టులకు కిషన్ రెడ్డి నిధులు తేలేదని విమర్శ
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జూన్11,(నిజం చెపుతాం) తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తాను పదవిలో ఉన్నంత కాలం కేసీఆర్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీలో ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. ఆ కుటుంబమే తెలంగాణ రాష్ట్రానికి ప్రధాన శత్రువని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఢిల్లీలో బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.

### తెలంగాణ సర్కారు బడుల్లో ప్రీ
## ప్రైమరీ తరగతులు


**- తగ్గుతున్న విద్యార్థుల సంఖ్యను నివారించేందుకే నిర్ణయం**

- 210 పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ ఏర్పాటు
- 2025-26 విద్యా సంవత్సరం నుంచి ప్రవేశాలు
- ప్రైవేటు స్కూళ్లకు వెళ్తున్న చిన్నారులను ఆకర్షించే యత్నం
- డీఈవోలకు ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు



### ఐపీఎల్ ఫ్రాంఛైజీని
## కొనే ఉద్దేశం లేదు

- ఆర్సీబీ కొనుగోలు వార్తలను కొట్టిపారేసిన కర్ణాటక డిప్యూటీ సీఎం
- నేను రాయల్ ఛాలెంజ్ కూడా తాగను" అంటూ చమత్కరించిన డీకే



### పాకిస్థాన్ రక్షణ బడ్జెట్‌లో 20 శాతం
## పెరుగుదల

- 2025-26 ఆర్థిక సంవత్సరానికి 2.55 లక్షల కోట్ల పాక్ రూపాయల కేటాయింపు
- భారత్‌తో పెరిగిన ఉద్రిక్తతలు, అంతర్గత భద్రతా వైఫల్యాల ప్రభావం
- ఆపరేషన్ సిందూర్' ఘటనతో సైన్యంపై పెరిగిన ఒత్తిడి
- ఆర్థిక కష్టాల్లోనూ సైనిక వ్యయం పెంపుపై ప్రతిపక్షాల తీవ్ర విమర్శలు



జూన్11,(నిజం చెపుతాం) భారత్‌తో సరిహద్దు ఉద్రిక్తతలు తీవ్రస్థాయిలో కొనసాగుతున్న వేళ, అంతర్గతంగా భద్రతా వైఫల్యాలపై విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో పాకిస్థాన్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను రక్షణ బడ్జెట్‌ను ఏకంగా 20 శాతం పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మేరకు పాక్ ఆర్థిక మంత్రి మహమ్మద్ ఔరంగజేబ్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి బడ్జెట్‌లో సైనిక వ్యయానికి పెద్దపీట వేశారు.

### కేసీఆర్ ను 50 నిమిషాల పాటు విచారించిన
## కాళేశ్వరం కమిషన్

- పార్టీ నేతలతో కలిసి బీఆర్కే భవన్ కు వచ్చిన బీఆర్ఎస్ అధినేత
- అనారోగ్యం కారణంగా ఇన్ కెమెరా విచారణను ఎంచుకున్న మాజీ సీఎం
- కాళేశ్వరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఫైల్ ఇచ్చిన కేసీఆర్
- కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్ వివిధ డాక్యుమెంట్లను జస్టిస్ పీసీ ఘోష్ కు అందజేత



### కొత్త మంత్రులు వివేక్, లక్ష్మణ్,
## శ్రీహరికి శాఖలు ఖరారు

- అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ బాధ్యతలు
- గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్ శాఖల అప్పగింత
- వాకిటి శ్రీహరికి క్రీడలు, యువజన సర్వీసులు, పశు సంవర్ధక శాఖలు



### పంటలకు గిట్టుబాటు ధరల్లేక
## రైతులు ఆత్మహత్యలు

- రైతుల సమస్యలపై కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు
- పంటలకు గిట్టుబాటు ధరల్లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన
- తమ పాలనలో రైతు రాజ్యం నడిచిందని, రైతులకు స్వర్ణయుగమని వ్యాఖ్య



### పల్లా రాజేశ్వర్ రెడ్డి..
## పరామర్శించిన కేసీఆర్

- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో జారిపడి గాయపడ్డ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
- యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న పల్లా
- కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం నేరుగా ఆసుపత్రికి వెళ్లిన కేసీఆర్



# నేను ఉన్నంత కాలం కాంగ్రెస్‌లోకి కేసీఆర్ కుటుంబానికి ఎంట్రీ లేదు: రేవంత్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తాను పదవిలో ఉన్నంత కాలం కేసీఆర్ కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీలో ప్రవేశం ఉండదని స్పష్టం చేశారు. ఆ కుటుంబమే తెలంగాణ రాష్ట్రానికి ప్రధాన శత్రువని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. ఢిల్లీలో బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ, మంత్రులకు శాఖల కేటాయింపు అంశంపై ఢిల్లీలో అధిష్ఠానంతో ఎటువంటి చర్చలు జరగలేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ చేరుకున్న తర్వాత పార్టీలోని ముఖ్య నేతలందరితో సంప్రదింపులు జరిపి, ఆ తర్వాతే శాఖల కేటాయింపుపై తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా కర్ణాటకలో కులగణన అంశంపై మాత్రమే అధిష్ఠానంతో చర్చించినట్లు రేవంత్ రెడ్డి వివరించారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే ప్రజల ముందు ఉంచుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే రెండు రోజుల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లను బహిర్గతం చేస్తానని ఆయన వెల్లడించారు. ఈ ప్రాజెక్టులో జరిగిన అవకతవకలు, ఇతర అంశాలపై స్పష్టత ఇస్తామని ఆయన అన్నారు.తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రాకుండా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అడ్డుపడుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలోని ఏ ఒక్క ప్రాజెక్టుకు కూడా కిషన్ రెడ్డి కేంద్రం నుంచి నిధులు తీసుకురాలేకపోయారని ఆయన విమర్శించారు.

# ఆస్తి రిజిస్ట్రేషన్ యాజమాన్యానికి గ్యారెంటీ కాదన్న సుప్రీంకోర్టు సుప్రీంకోర్టు ఏం చెప్పింది?

మొదటిపేజీ తరువాయి.

గతంలో చాలామంది ఆస్తి రిజిస్టర్ అయితే యాజమాన్యం తమకే దక్కుతుందని భావించేవారు. అయితే, సుప్రీంకోర్టు తాజా తీర్పు ఈ అభిప్రాయాన్ని మార్చేసింది. ఆస్తిని వినియోగించుకోవడం, నిర్వహించడం, బదిలీ చేయడం వంటి చట్టపరమైన హక్కులే నిజమైన యాజమాన్యం కిందకు వస్తాయని కోర్టు వివరించింది. "కేవలం రిజిస్ట్రేషన్ పూర్తి యాజమాన్య హక్కులను కల్పించదు" అని సుప్రీంకోర్టు స్పష్టంగా పేర్కొంది. యాజమాన్యాన్ని నిరూపించుకోవడానికి సమగ్రమైన పత్రాలు తప్పనిసరి అని, ఆస్తి వివాదాల పరిష్కారంలో చట్టపరమైన తీర్పులదే కీలక పాత్ర అని నొక్కి చెప్పింది. ఆస్తి యజమానులపై ప్రభావం కొనుగోలు, వారసత్వం లేదా ఇతర మార్గాల ద్వారా ఆస్తులు పొందినవారికి ఈ తీర్పు చాలా ముఖ్యమైనది. ఆస్తి యజమానులు ఇకపై తమ ఆస్తి పత్రాలన్నింటినీ న్యాయ నిపుణుల ద్వారా ధ్రువీకరించుకోవాలని, యాజమాన్యం, రిజిస్ట్రేషన్ సమస్యలపై న్యాయవాదుల సలహా తీసుకోవాలని సూచించింది. ఆస్తి చట్టాలలో వస్తున్న మార్పులు, కోర్టుల వ్యాఖ్యానాలపై కూడా అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం. వివిధ రంగాలపై ప్రభావఈ తీర్పు ఫలితంగా రియల్ ఎస్టేట్ రంగం, న్యాయపరమైన పద్ధతులలో మార్పులు వచ్చే అవకాశం ఉంది. డెవలపర్లు, కొనుగోలుదారులు, న్యాయవాదులు మరింత స్పష్టమైన చట్టపరమైన చట్రంలో పనిచేయాల్సి ఉంటుంది. కేవలం రిజిస్ట్రేషన్ కంటే చట్టపరమైన యాజమాన్యానికి ప్రాధాన్యత పెరగడం వల్ల ఆస్తి లావాదేవీలు మరింత విశ్వసనీయంగా మారవచ్చు. ఇది ఆస్తుల విలువలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది.భవిష్యత్ కార్యాచరణసుప్రీంకోర్టు నిర్ణయం భారతదేశంలో ప్రస్తుత ఆస్తి చట్టాల సమీక్షకు దారితీస్తుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆస్తి రిజిస్ట్రేషన్, చట్టపరమైన యాజమాన్యం మధ్య స్పష్టమైన వ్యత్యాసాన్ని చూపే పటిష్టమైన, పారదర్శకమైన న్యాయ వ్యవస్థను రూపొందించడమే దీని లక్ష్యం. ఈ తీర్పు ఆస్తి లావాదేవీలలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోంది.

# ప్రధాని మోదీతో భేటీ కావాలంటే ఈ టెస్టు తప్పనిసరి

మొదటిపేజీ తరువాయి.

తాజాగా నమోదవుతున్న కేసులతో దేశంలో యాక్టివ్ కేసుల సంఖ్య 7 వేలు దాటింది. బుధవారం కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, గత 24 గంటల్లో దేశవ్యాప్తంగా 306 కొత్త కరోనా కేసులు వెలుగుచూశాయి. దీంతో ప్రస్తుతం చికిత్స పొందుతున్నవారి సంఖ్య 7,121కి చేరింది. ఇప్పటివరకు దేశంలో కొవిడ్ కారణంగా మరణించిన వారి సంఖ్య 74కు పెరిగింది.ఈ పరిస్థితుల దృష్ట్యా, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, కొవిడ్ నిబంధనలు పాటించాలని ఆరోగ్య శాఖ సూచించింది. ముఖ్యంగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యే కేంద్ర మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర ముఖ్యమైన వ్యక్తులు తప్పనిసరిగా ఆర్టీ-పీసీఆర్ పరీక్ష చేయించుకోవాలని పీఎంఓ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఇందుకు అవసరమైన ఏర్పాట్లను కూడా పీఎంఓ అధికారులు చేస్తున్నారని సమాచారం.దేశవ్యాప్తంగా నమోదైన మొత్తం 7,121 యాక్టివ్ కేసుల్లో కేరళలో అత్యధికంగా 2,223 కేసులు ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో గుజరాత్ (1,223), ఢిల్లీ (757), పశ్చిమ బెంగాల్ (747), మహారాష్ట్ర (615), కర్ణాటక (459) రాష్ట్రాలు నిలిచాయి. ఆంధ్రప్రదేశ్‌లో 72 యాక్టివ్ కేసులు ఉండగా, తెలంగాణలో 11 కేసులు నమోదయ్యాయి. ఉత్తర ప్రదేశ్‌లో 229, తమిళనాడులో 204, రాజస్థాన్‌లో 138, హర్యానాలో 125, మధ్యప్రదేశ్‌లో 65, ఛత్తీస్‌గఢ్‌లో 48, బీహార్‌లో 47, ఒడిశాలో 41, సిక్కిం, పంజాబ్‌లలో ఒక్కో రాష్ట్రంలో 33 చొప్పున కేసులు ఉన్నాయి. పుదుచ్చేరి, ఝార  ండ్‌లలో చెరో 10, జమ్ముకశ్మీర్‌లో 9, అసోం, గోవాలలో 6 చొప్పున, చండీగఢ్, ఉత్తరాఖండ్‌లలో 3 చొప్పున, హిమాచల్ ప్రదేశ్‌లో 2, మణిపూర్, త్రిపుర రాష్ట్రాల్లో ఒక్కో కేసు చొప్పున నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ విద్య: తెలంగాణ ప్రభుత్వం కీలక ఉత్తర్వులు

మొదటిపేజీ తరువాయి.

తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి తెలంగాణ ప్రభుత్వం మరో కీలక ముందడుగు వేసింది. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడుల్లోనూ ఇకపై ప్రీ ప్రైమరీ విద్యను అందించాలని నిర్ణయించింది. ఈ మేరకు నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల నిర్వహణకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.ప్రస్తుతం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచే ప్రవేశాలు కల్పిస్తున్నారు. అయితే, ప్రైవేటు పాఠశాలల్లో మాత్రం మూడేళ్ల వయసు నుంచే నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ వంటి ప్రీ ప్రైమరీ తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయసులోనే పునాది విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రైవేటు కాన్వెంట్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ఈ పరిణామం ప్రభుత్వ పాఠశాలల్లో ఏటా విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గడానికి ఒక కారణంగా ప్రభుత్వం గుర్తించింది.ఈ నేపథ్యంలో, ప్రభుత్వ పాఠశాలల్లో కూడా శిశు విద్యను అందుబాటులోకి తేవాలని ప్రభుత్వం సంకల్పించింది. 2025-26 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన 210 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. ఈ పాఠశాలల్లో నర్సరీ, ఎల్‌కేజీ, యూకేజీ తరగతుల్లో విద్యార్థులను చేర్చుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారులకు (డీఈవోలకు) స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది.

# ఆపరేషన్ సిందూర్' దెబ్బ.. రక్షణ బడ్జెట్‌ను అమాంతం పెంచేసిన పాక్

మొదటిపేజీ తరువాయి.

తాజా బడ్జెట్ ప్రతిపాదనల ప్రకారం, రక్షణ రంగానికి 2.55 లక్షల కోట్ల పాకిస్థానీ రూపాయలు (సుమారు 9 బిలియన్ డాలర్లు) కేటాయించారు. గత ఆర్థిక సంవత్సరం (2024-25)లో ఈ కేటాయింపులు 2.12 లక్షల కోట్ల రూపాయలు (సుమారు 7.44 బిలియన్ డాలర్లు)గా ఉన్నాయి. ఇటీవలి కాలంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు తారస్థాయికి చేరిన విషయం తెలిసిందే. భారత పాలిత కశ్మీర్‌లో 26 మంది హిందూ యాత్రికుల మృతికి కారణమైన ఉగ్రదాడి అనంతరం, రెండు అణ్వస్త్ర దేశాల మధ్య క్షిపణులు, డ్రోన్ల దాడులు చోటుచేసుకున్నాయి. మే ఆరంభంలో కాల్పుల విరమణ ఒప్పందం కుదిరినప్పటికీ, సరిహద్దుల్లో ఉద్రిక్త వాతావరణం ఇంకా చల్లారలేదు.ఈ నేపథ్యంలో దేశ రక్షణకే తమ ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని ఆర్థిక మంత్రి మహమ్మద్ ఔరంగజేబ్ స్పష్టం చేశారు. అయితే, మొత్తం ప్రజా వ్యయాన్ని 7 శాతం తగ్గించి 17.57 లక్షల కోట్ల రూపాయలకు (సుమారు 62 బిలియన్ డాలర్లు) పరిమితం చేసినప్పటికీ, రక్షణ వ్యయాన్ని గణనీయంగా పెంచడం గమనార్హం. పర్యావరణ మార్పుల వల్ల తీవ్రంగా నష్టపోతున్న పాకిస్థాన్, విద్య, వ్యవసాయం, వాతావరణ మార్పుల వల్ల కలిగే నష్ట నివారణ చర్యల కంటే రక్షణ రంగానికే అధిక నిధులు కేటాయించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఈ వ్యయ పెంపునకు గల వ్యూహాత్మక కారణాలను వివరించారు. "సాంప్రదాయ యుద్ధంలో భారత్‌ను ఓడించిన తర్వాత, ఇప్పుడు ఆర్థిక రంగంలో కూడా మనం వారిని అధిగమించాలి. కేవలం సైనికంగానే కాకుండా, ఆర్థికంగా కూడా పాకిస్థాన్ ముందుకు సాగాలి" అని ఆయన వ్యాఖ్యానించారు.ఇటీవలి సంక్షోభాల సమయంలో, ముఖ్యంగా 'ఆపరేషన్ సిందూర్' ఘటనలో పాకిస్థాన్ సైనిక దళాల సన్నద్ధత, ప్రతిస్పందన సామర్థ్యంలోని లోపాలు బహిర్గతమయ్యాయని తీవ్ర విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో సైనిక సామర్థ్యాన్ని పునరుద్ధరించుకోవడానికి, దేశీయంగా సాయుధ బలగాలపై విశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి ఈ బడ్జెట్ పెంపు ఒక రక్షణ వ్యూహంగా కనిపిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.అయితే, రక్షణ రంగానికి ఇంత భారీ మొత్తంలో నిధులు కేటాయించడంపై ప్రతిపక్షాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఇప్పటికే బలహీనంగా ఉన్న ఆర్థిక వ్యవస్థపై ఈ నిర్ణయం మరింత భారం మోపుతుందని, కీలకమైన పౌర రంగాల నుంచి నిధులను పక్కదారి పట్టిస్తుందని వారు ఆరోపిస్తున్నారు

# పంటలకు గిట్టుబాటు ధరల్లేక రైతులు ఆత్మహత్యలు

మొదటిపేజీ తరువాయి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కూటమి ప్రభుత్వం వారిని పట్టించుకునే స్థితిలో లేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టడం అన్నదాతలకు శాపంగా పరిణమించిందని ఆయన అన్నారు. బుధవారం ప్రకాశం జిల్లా పొదిలిలోని పొగాకు బోర్డు కార్యాలయాన్ని సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రస్తుత ప్రభుత్వ హయాంలో రైతులు నానా అవస్థలు పడుతున్నారని, వారి సమస్యలను పట్టించుకునేవారే కరువయ్యారని జగన్ విమర్శించారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి దాపురించిందని, ప్రకాశం జిల్లాలోని పర్చూరు, కొండెపి ప్రాంతాల్లో ఇటీవలే ఇద్దరు రైతులు తనువు చాలించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఏ పంటకూ గిట్టుబాటు ధర లభించడం లేదని, మద్దతు ధర కంటే తక్కువకే అమ్ముకోవాల్సిన దయనీయ పరిస్థితుల్లో రైతులున్నారని ఆయన ఆరోపించారు.మాది రైతు రాజ్యం, ఇది దళారీల రాజ్యంతమ ప్రభుత్వ హయాంలో రైతు రాజ్యం నడిచిందని, అది రైతులకు స్వర్ణయుగమని జగన్ పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే పెట్టుబడి సాయం అందించామని, కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక రైతు భరోసా సాయం అందడం లేదని విమర్శించారు. కేంద్రం ఇచ్చే ఆరు వేల రూపాయలతో పాటు మరో ఇరవై వేల రూపాయలు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారని, కానీ గత ఏడాది ఆ ఇరవై వేల రూపాయలను ఎగ్గొట్టారని ఆరోపించారు. "మోదీ తన వాటా ఇచ్చారు, చంద్రబాబు మాత్రం ఎగనామం పెట్టారు" అని ఆయన అన్నారు.తమ హయాంలో ప్రతి రైతుకు కనీస మద్దతు ధర కల్పించామని, అదనంగా పది వేల రూపాయల వరకు అందించామని తెలిపారు. పారదర్శకంగా ఉచిత బీమా పథకాన్ని అమలు చేశామని, రైతు భరోసా కేంద్రాలు (ఆర్బీకేలు) రైతులకు వెన్నెముకగా నిలిచాయని వివరించారు. మూడు వేల కోట్ల రూపాయలతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి, మార్కెట్‌లో పోటీ పెంచి రైతులకు గిట్టుబాటు ధర లభించేలా చేశామన్నారు. కేంద్రం ప్రకటించిన పంటలకే కాకుండా, రాష్ట్రం తరఫున అనేక పంటలకు కనీస మద్దతు ధర కల్పించామని, ఏ పంటకైనా గిట్టుబాటు ధర లేకుంటే ఆర్బీకేల ద్వారా కొనుగోలు చేశామని గుర్తు చేశారు. ఐదెకరాల మిర్చి రైతులకు నాలుగు లక్షల రూపాయల పరిహారం అందించిన ఘనత తమ ప్రభుత్వానిదని చెప్పారు.కూటమి పాలనలో అంతా అధ్వానకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉచిత బీమా పథకాన్ని ఎత్తివేశారని జగన్ ఆరోపించారు. దళారుల ప్రమేయం లేకుండా ఇప్పుడు పంటలు అమ్ముకునే పరిస్థితి లేదని, ఈ-క్రాప్ వ్యవస్థను నీరుగార్చారని విమర్శించారు. ఇన్‌పుట్ సబ్సిడీని గాలికొదిలేశారని, కల్తీ ఎరువులు, కల్తీ విత్తనాలతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.పొగాకు రైతుల కష్టాలను ప్రస్తావిస్తూ, 2023-24లో కిలో పొగాకు 366 రూపాయలకు అమ్ముడుపోగా, ఇప్పుడు 240 రూపాయలు కూడా రావడం లేదని అన్నారు. గతంలో క్వింటాల్ పొగాకు 24 వేల రూపాయలకు తగ్గకుండా రైతు అమ్ముకున్నాడని తెలిపారు. 220 మిలియన్ టన్నుల పొగాకును సేకరించాల్సి ఉండగా, కేవలం 40 మిలియన్ టన్నులనే సేకరించారని, నాణ్యమైన హైగ్రేడ్ పొగాకుకు కూడా గిట్టుబాటు ధర దక్కడం లేదని ఆరోపించారు.పొగాకు బ్లాక్ బర్లీ రైతు ఎకరాకు 80 వేల రూపాయల వరకు నష్టపోతున్నారని వివరించారు. తమ హయాంలో మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించి మార్కెట్‌లో పోటీ పెంచామని, ఇప్పుడెందుకు ఆ పని చేయడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మార్క్‌ఫెడ్ ఎందుకు వేలంలో పాల్గొనడం లేదని, చంద్రబాబుకు, దళారులకు మధ్య ఉన్న సంబంధాల వల్లే రైతులు నష్టపోతున్నారని ఆరోపించారు.

# కేసీఆర్ ను 50 నిమిషాల పాటు విచారించిన కాళేశ్వరం కమిషన్

మొదటిపేజీ తరువాయి.

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను కాళేశ్వరం కమిషన్ సుమారు 50 నిమిషాల పాటు విచారించింది. ఈ రోజు మధ్యాహ్నం హరీశ్ రావుతో పాటు పార్టీ సీనియర్ నేతలతో కలిసి కేసీఆర్ బీఆర్కే భవన్ కు చేరుకున్నారు. స్వల్ప అనారోగ్యాన్ని కారణంగా చూపుతూ ఇన్ కెమెరా విచారణను కేసీఆర్ ఎంచుకున్నారు. దీంతో ఓపెన్ కోర్టులో ఉన్న వారందరినీ అధికారులు బయటకు పంపించారు. అనంతరం జస్టిస్ పీసీ ఘోష్ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ప్రశ్నించారు. ప్రాజెక్టు రీ ఇంజినీరింగ్, ఆనకట్టల నిర్మాణం, ఒప్పందాలు, కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు, నీటి నిల్వ తదితర అంశాలకు సంబంధించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నలు సంధించినట్లు సమాచారం. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి కేసీఆర్ వివిధ డాక్యుమెంట్లను జస్టిస్ పీసీ ఘోష్ కు అందజేసినట్లు అధికార వర్గాలు తెలిపాయి. దీంతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఫైలును కూడా అందించినట్లు పేర్కొన్నాయి. కాగా, ఇప్పటి వరకు కాళేశ్వరం కమిషన్ 114 మందిని విచారించింది. ఇన్నాళ్లూ అధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులను ప్రశ్నించింది. ఇటీవల మాజీ మంత్రులు ఈటల రాజేందర్, హరీశ్ రావులను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారించింది. తాజాగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను 50 నిమిషాల పాటు విచారించింది. కాగా, కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ కుంగడం, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సీపేజీ నేపథ్యంలో కాంగ్రెస్ సర్కారు గతేడాది మార్చిలో కాళేశ్వరం కమిషన్ ను ఏర్పాటు చేసి విచారణకు ఆదేశించింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ ఆధ్వర్యంలో ఈ కమిషన్ ను ఏర్పాటు చేసింది.

# యశోద ఆస్పత్రిలో పల్లా రాజేశ్వర్ రెడ్డి.. పరామర్శించిన కేసీఆర్

బీఆర్ఎస్ సీనియర్ నేత, శాసనసభ్యులు పల్లా రాజేశ్వర్ రెడ్డి బుధవారం ఉదయం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంలో కాలు జారి కింద పడటంతో ఆయనకు గాయాలయ్యాయి. ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆయన్ను పరామర్శించారు.బుధవారం బీఆర్కే భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై ఏర్పాటు చేసిన జ్యుడీషియల్ కమిషన్ విచారణకు కేసీఆర్ హాజరయ్యారు. విచారణ ముగిసిన వెంటనే ఆయన నేరుగా యశోద ఆస్పత్రికి వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతున్న పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి వివరాలు తెలుసుకున్నారు.కేసీఆర్ వెంట బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీష్ రావు తదితరులు ఉన్నారు. పల్లా త్వరగా కోలుకోవాలని కేసీఆర్ ఆకాంక్షించారు. కేసీఆర్‌తో పాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కూడా యశోద ఆస్పత్రికి వెళ్లి పల్లా రాజేశ్వర్ రెడ్డిని పరామర్శించారు.

# కొత్త మంత్రులు వివేక్, లక్ష్మణ్, శ్రీహరికి శాఖలు ఖరారు చేసిన సీఎం రేవంత్

తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన ముగ్గురు నూతన మంత్రులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం శాఖలను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.కేటాయించిన శాఖల వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అడ్లూరి లక్ష్మణ్‌కు ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ శాఖల బాధ్యతలు అప్పగించారు. గడ్డం వివేక్‌కు కార్మిక శాఖతో పాటు గనులు, భూగర్భ వనరుల శాఖలను కేటాయించారు. వాకిటి శ్రీహరికి క్రీడలు, యువజన సర్వీసులు, పశు సంవర్ధక శాఖల బాధ్యతలను ముఖ్యమంత్రి అప్పగించారు.ఈ తాజా విస్తరణతో తెలంగాణ క్యాబినెట్‌లోని మంత్రుల సంఖ్య 15కు చేరింది. ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖలలో ఎలాంటి మార్పులు చేయకుండా, ముఖ్యమంత్రి తన వద్ద ఉన్న శాఖలనే కొత్తగా నియమితులైన మంత్రులకు కేటాయించడం గమనార్హం.

# ఘనంగా బత్తుల విప్లవ్ గౌడ్ జన్మదిన వేడుకలు

**- ప్రభుత్వ దవాఖానాలో రోగులకు పండ్లు,బ్రెడ్లు పంచిన విప్లవ గౌడ్ అభిమానులు**



చౌటుప్పల్,జూన్ 11(నిజం చెపుతాం): చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో చౌటుప్పల్ మాజీ వార్డు సభ్యులు,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,యువ నాయకులు యువ కిశోరం బత్తుల విప్లవ్ గౌడ్ జన్మదిన వేడుకలను వారి అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి విప్లవ గౌడ్ తో కేక్ కట్ చేయించారు.అనంతరం పూలమాలతో శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బంగారు గడ్డలోని ప్రభుత్వ దావకానల్లోని రోగులకు పండ్లు బ్రెడ్లను వారి అభిమానులు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో షాదిఖానా చైర్మన్ ఎండి కరీం,ఎండి ఎజాస్,ఆవుల యేసు యాదవ్,ఉడుగు వెంకటేశం గౌడ్,మైలారం రాఘవేంద్ర,మైలారం శ్రీశైలం, హారిఫ్,బడుగు అంజయ్య, రియాజ్ మరియు అధిక సంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొని,విప్లవ గౌడ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మన ఆలోచన సాధన సమితి(మాస్)రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన లిగోద మల్లికార్జున్ గౌడ్



చౌటుప్పల్,జూన్11(నిజం చెపుతాం):మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో నూతన రాష్ట్ర కమిటీని బుధవారం రోజున ఏర్పాటు చేశారు.ఈ కమిటీలో మునుగోడ నియోజకవర్గం,చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లి గ్రామానికి చెందిన గోదా మల్లికార్జున్ గౌడ్ ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించారు.ఈ సందర్భంగా మల్లికార్జున్ గౌడ్ మాట్లాడుతూ.నాకు రాష్ట్ర కమిటీలో కీలకమైన బాధ్యతను అప్పగించినందుకు మాస్ అధ్యక్షులు కటకం నర్సింగ్ రావు మరియు గడ్డం నరసింహ గౌడ్,దొంత ఆనందం,పూస నరసింహ బెస్త లకు కృతజ్ఞతలు తెలుపుతూ..సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశమైనటువంటి అన్ని రంగాలలో రాజకీయ,ఆర్థిక, సామాజికంగా వెనుకబడి గ్రామాలలో ఉన్న బీసీలను కుల వృత్తులు చేసుకునే వారిని రాజకీయపార్టీలకు అతీతంగా బీసీలను చైతన్య పరచడమే ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ఈ సంస్థ నియమ నిబంధనలకు లోబడి,బీసీల ఐక్యతకు నా వంతు కృషి చేస్తానని తెలియజేశారు.

# సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో లీగల్ ఎయిడ్ క్లినిక్



వలిగొండ జూన్ 11 (నిజం చెపుతాం) మండలంలోని టేకులసోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అదేశాలనుసారం, మండల న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో లీగల్ వాలంటీర్ బత్తుల గణేష్ కేంద్రం నందు (ఎల్ ఎస్ యు ఎం) లీగల్ ఎయిడ్ క్లినిక్ ను ఏర్పాటు చేశారు. కేంద్రంలో అడ్మిషన్ రిజిస్టర్, హాజరు రిజిస్టర్ లు పరిశీలించారు. అక్కడ ఉండే మానసిక వికలాంగులకి కల్పిస్తున్న సౌకర్యాలు, వసతులు, మౌలిక సదుపాయాల పై ఇంఛార్జి తో చర్చించి, బోజన నాణ్యత ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం ఇంఛార్జిలు గోపతి మీనాక్షి, కనుమత రెడ్డి, జ్యోతి ఉన్నారు.

# గుండెబోయిన వేణు యాదవ్ ను సన్మానం చేసిన చౌటుప్పల్ యాదవ సంఘ నాయకులు



చౌటుప్పల్,జూన్ 11 (నిజం చెపుతాం):భారతీయ జనతా పార్టీ మున్సిపల్ నూతన కార్యవర్గం విస్తరణలో భాగంగా చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లికి చెందిన గుండెబోయిన వేణు యాదవ్ ను నియమించడం పట్ల హర్షం వ్యక్తపరుస్తూ.. బుధవారం అఖిల భారత యాదవ మహాసభ చౌటుప్పల్ మండల అధ్యక్షులు చినుకని మల్లేష్ యాదవ్ యాదవ్ అధ్యక్షతన వారిని సన్మానం చేశారూ.ఈ సందర్భంగా చినుకని మల్లేష్ యాదవ్ మాట్లాడుతు..యాదవులు అన్ని రంగాలలో ఎదగాలని ఆకాంక్షిచారు.ఈ కార్యక్రమంలో యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్ యాదవ్,నల్ల పర్వతాలు యాదవ్,ఆవుల ఏసు యాదవ్,గంగనబోయిన వెంకటేష్ యాదవ్,మార్గం నర్సింహా యాదవ్,నల్ల గణేష్ యాదవ్,గజ్జి పాండు యాదవ్,మార్గం వెంకటేష్ యాదవ్,మార్గం స్వామి యాదవ్,ఆవుల ఇస్తారీ, ఎర్రసాని విజయ్ కుమార్ యాదవ్,ఆవుల రాజు యాదవ్,మెండే మల్లేశం యాదవ్,మెండే బుచ్చయ్య యాదవ్,ముక్కెర్ల రాజు యాదవ్,యముడాల సాయికృష్ణ యాదవ్,కడారి ఐలయ్య యాదవ్, ఎర్రగోని మల్లేష్ యాదవ్,గుండెబోయిన రమేష్ యాదవ్,చినుకని శివప్రసాద్ యాదవ్,చినుకని యువరాజు యాదవ్,గుండెబోయిన సత్యనారాయణ యాదవ్,జాల అంజయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు అవగాహన సదస్సు




**- చల్ల గురుగుల రఘుబాబు**

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 11(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని స్థానిక 24వ వార్డు శివ మఠం వద్ద ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అవగాహన సదస్సు కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యుడు సీనియర్ కమిటి నాయకుడు చల్ల గురుగుల రఘుబాబు అధ్యక్షత వహించినారు. ఈ సందర్భంగా ఆయన కార్యక్రమము ఉద్దేశించి మాట్లాడుతూ...గత 10 సంవత్సరాల నుండి పేదలకు ఇండ్లు లేక, ప్రభుత్వం నుండి ఎలాంటి ఆధారం లేక ఇల్లు లేక పేద కుటుంబాలకు ఎలాంటి ఇంటి నిర్మాణాలను చేపట్టలేదు. ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సహకారంతో పేద కుటుంబాలకు నీడను ఇవ్వాలనే ఉద్దేశముతో ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తెచ్చి 5 లక్షల రూపాయలు ఒక్కొక్క ఇంటికి లబ్దిదారుకు 5 లక్షలు మంజూరు చేయిస్తున్నారని అందులో భాగంగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నాయకత్వంలో 24వ వార్డులో 34 ఇండ్లు మంజూరు అయినాయి. పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలియచేసినారు. ఈ కార్యక్రమంలో హౌజింగ్ ఎ.ఈ రవీందర్ రెడ్డి, లబ్దిదారులకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటి సభ్యులు గంగరాజు సూర్య ప్రకాష్, కమ్మ మల్లీశ్వరి వెంకట్, మహ్మద్ మసూద్,వార్డు ఆఫీసర్ రాధిక,ఆర్.పి. సిద్ధేశ్వరి,వార్డు నాయకులు దొప్ప కుమార్,కమ్మ రమేష్,రత్నాపురం రాజు,రంకె భారతమ్మ, మైలారం క్రిష్ణవేణి,సిద్ధెంకి సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

# గత 11 సంవత్సరాలలో మోడీ అభివృద్ధి పథకాలు

**- దేశ అభివృద్ధి మోడీ లక్ష్యం**




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో: జూన్ 11(నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ భువనగిరి మండల అధ్యక్షుడు చిర్కా సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రోజు భువనగిరి జిల్లా బిజెపి పార్టీ కార్యాలయంలో మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల సంకల్పంతో సహకారం మండల కార్యశాఖ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాట్లాడుతూ...గత 11 సంవత్సరాల నుంచి మోడీ చేసిన అభివృద్ధి పథకాలు అలాగే వారు తీసుకున్న సాహసోపతమైన నిర్ణయాలు,అలాగే వారు దేశానికి చేసిన సేవలను గుర్తు చేసారు.రాబోయే రోజుల్లో ప్రతి గ్రామంలో పార్టీని బలోపేతం చేస్తూ రాబోయే స్థానిక ఎలక్షన్లలో గెలుపే దిశగా కార్యకర్తలందరూ పనిచేయాలని మార్గ నిర్దేశం చేశారు. అలాగే ఈ కార్యక్రమానికి జిల్లా జిల్లా అధ్యక్షులు ఉట్కూరి అశోక్ గౌడ్ ఇచ్చేశారు. వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ...నరేంద్ర మోడీ గారు చేసిన అభివృద్ధి పథకాలు గురించి వివరించడం జరిగింది అలాగే రాబోయే స్థానిక ఎలక్షన్లలో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని చెప్పడం జరిగింది. అలాగే భువనగిరి మండల కమిటీని ప్రకటించడం జరిగింది.ఉపాధ్యక్షులుగా తోటకూరి అశోక్ యాదవ్,వెంకటేష్ నాయక్,ప్రధాన కార్యదర్శిగా నాగు వినోద్ కుమార్,మాటూరు అనిల్ గౌడ్,కార్యదర్శిగా జ్ఞానేశ్వర్ లను జిల్లా అధ్యక్షులు ప్రకటించారు.ఈ కార్యక్రమానికి ఇన్చార్జి జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి, విచ్చేశారు.అలాగే ఈ కార్యక్రమం కన్వీనర్ వడ్డెర వెంకటేష్, కోకన్వీనర్ వెంకటేష్ నాయక్,అలాగే జిల్లా కౌన్సిల్ మెంబర్ బబ్బురి సురేష్ జిల్లా కార్యదర్శి వైజయంతి,మండల ప్రధాన కార్యదర్శి మాటూరి అనిల్ గౌడ్,సీనియర్ నాయకులు క్యాసని శ్రీనివాస్,మట్ట ఆంజనేయులు,నల్లమస శేఖర్,బుగ్గ దేవేందర్,బూరుగు మణికంఠ,మాణిక్యం రెడ్డి,ఉపేందర్, గణేష్,శ్రీకాంత్,గ్రామ శాఖ బూత్ అధ్యక్షులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన బస్సు పాస్ చార్జీలను వెంటనే తగ్గించాలి

**- పి.డి.ఎస్.యు,పివైఎల్.**



ఆలేరు జూన్ 11 (నిజం చెపుతాం)ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం,ప్రగతిశీల యువజన సంఘం ల ఆధ్వర్యంలో విద్యార్థులకు పెంచిన బస్ పాస్ చార్జీలను తగ్గించాలని డిమాండ్.ఈ సందర్భంగా ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడి కుమార్ మాట్లాడుతూ అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక హామీలను విద్యార్థులకు ఇచ్చి అధికారంలోకి రాగానే హామీలను నెరవేర్చకుండా కాలయాపన చేస్తుందని అన్నారు.అలాగే నేడు రాష్ట్రంలో అధిక శాతం విద్యార్థులు వారి కళాశాలలకు పాఠశాలకు రావడానికి ఉపయోగించే బస్సు పాస్ చార్జీలను పెంచి విద్యార్థుల పైన భారం వేయడమంటే విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసి విద్యకి దూరం చేయడమే అని అన్నారు.మహాలక్ష్మి పథకం మహిళలకు బహుమతి అని గొప్పలు చెప్పుకునే ఈ ప్రభుత్వానికి రాష్ట్రంలోని విద్యార్థులు కనబడడం లేదా అని మండిపడ్డారు.అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని హామీ ఇచ్చి ఈ రోజు వరకు ఒక్క జాబ్ నోటిఫికేషన్ కూడా విడుదల చేయకుండా కెసిఆర్ అడుగుజాడల్లోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా నడుస్తుందని అన్నారు.ఈ రోజుకి కనీసం రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరు అంటేనే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విద్యార్థుల పైన ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతుందని తెలిపారు.తక్షణమే పెంచిన బస్సు పాస్ చార్జీలను తగ్గించి విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డి.ఎస్.యు) ప్రగతిశీల యువజన సంఘం (పీ.వై.ఎల్) లుగా డిమాండ్ చేశారు.

# బహదూర్ పేట ను ప్రత్యేక వార్డు గా కేటాయించాలని మున్సిపల్ కమిషనర్‌కు వినతి



ఆలేరు జూన్ 11 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ కమిషనర్ కు బహదూర్ పేటను ప్రత్యేక వార్డుగా కేటాయించాలని వినతి పత్రం అందజేసిన బహదూర్ పేట నివాసులు.ఆలేరులోని ఇతర కాలనీలలో కలపడం వలన అభివృద్ధికి పరిపాలన సౌలభ్యం కు ఇబ్బందులు జరుగుతాయనీ,కాబట్టి ప్రత్యేక వార్డుగా కేటాయించాలని కమిషనర్ కు వార్డు విభజనలో భాగంగా అవకాశం కల్పించాలని ఆక్షేపణ పత్రంను అందజేశారు.పత్రం అందజేసిన వారిలో మాజీ కౌన్సిలర్ రాయపురం నరసింహులు,బి.ఆర్.ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ కుండే సంపత్,పీ.ఏ.సి.ఎస్ డైరెక్టర్ కూళ్ల సిద్ధులు,యూత్ అధ్యక్షులు పల్లె మహేష్,నాయకులు దొంతుల ఎల్లేష్,రాయపురం శేఖర్,సంగి నాగరాజు,వట్టిపల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పశుగ్రాసం సాగుపై రైతులకు అవగాహన

**-మేలైన పప్పు జాతి పశుగ్రాసం సాగు చేయాలి.. పశు వైద్యాధికారి చంద్రారెడ్డి**




రాజపేట,జూన్11(నిజంచెపుతాం)మండలంలోని పారుపల్లి గ్రామంలో పశువులు, జీవాల పెంపకం దార్లకు మేలైన పప్పు జాతి పశుగ్రాసాల సాగుపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాజపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి హాజరై రైతులకు మేలైన పశుగ్రాసం, సాగు వాటి ప్రాముఖ్యత గురించి వివరించారు. మేలైన పశుగ్రాసం సాగు చేయడం ద్వారా పాల ఉత్పత్తి పెరిగి తద్వారా పాడి పోషణ లాభదాయకంగా ఉంటుందని పశు పోషకులకు అవగాహన కల్పించారూ. గడ్డి కత్తిరించే మిషన్ వాడటం వల్ల 10 నుండి 20 శాతం గడ్డి వృధా కాకుండా 5 నుండి 10 శాతం పాల దిగుబడి వస్తుందని తెలిపారు. పశువులకు సీజనల్ గా వచ్చే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో రఘునాథపురం పశువైద్యాధికారి డాక్టర్ కె. భాస్కర్ మరియు పాడి రైతులు పాల్గొన్నారు.

# బాత్రూంలో జారిపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



చౌటుప్పల్,జూన్11 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం జై కేసారం గ్రామానికి చెందిన వ్యక్తి బాత్రూంలో కాలుజారి పడి చికిత్స పొందుతూ మృతి చెందిన న ం వ , ు ట న చోటుచేసుకుంది.చౌటుప్పల్ సిఐ జి.మన్మధ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం జై కేసారం గ్రామానికి చెందిన గండికోట శేఖర్(32)లారీ డ్రైవర్ కాగా,ఈ 05న సాయంత్రం 4:00 గంటల సమయంలో బాత్రూంలో ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడిపోగా తలకు వెనుక భాగంలో గాయం కాగా,వెంటనే భువనగిరిలోని విజయలక్ష్మి హాస్పిటల్ కు తరలించారు.అనంతరం తేదీ 06 న మెరుగైన చికిత్స కోసం గాంధీ హాస్పిటల్ తరలించినారు.అక్కడే చికిత్స పొందుతూ తేదీ 10 నాడు సాయంత్రం 04:42 గంటల సమయంలో మరణించాడు.అతని భార్య గండికోట కస్తూరి ఫిర్యాదు మేరకు ఎస్సై డి.నర్సిరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని సిఐ తెలిపారు.

# శివాలయం రాజగోపురం నిర్మాణానికి కృషి

హుజూర్ నగర్ జూన్ 11 నిజం చెపుతాం న్యూస్ పట్టణంలోని శ్రీ పార్వతి సహిత భీమ లింగేశ్వర స్వామి దేవాలయంలో రాజగోపురం, ప్రహరీ గోడ, కళ్యాణ మండపం నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు శివాలయ భక్త బృందం ప్రతినిధి గజ్జి ప్రభాకర్ అన్నారు. బుధవారం పట్టణంలోని శివాలయంలో ప్రహరీ గోడ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భక్తుల సహకారంతో సుమారు కోటి రూపాయల వ్యయంతో రాజగోపురం, ప్రహరీ గోడ డ్రైనేజీ పనులు దేవాలయ ప్రాంగణంలో సీసీ రోడ్డు నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి గారి సహాయ సహకారాలతో ఆలయ పనులకు శంకుస్థాపన చేసినట్లు తెలిపారు. ఎంతో మహిమ గలిగిన పురాతన కాలం నాటి శివాలయ పునర్నిర్మాణ పనులకు దాతలు సహకరించాలన్నారు. శివాలయంలో కళ్యాణ మండపానికి కూడా సహకారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఈవో గుజ్జుల కొండారెడ్డి, శివాలయ భక్త బృందం సభ్యులు గుండా శ్రీనివాసరావు, కంచర్ల



శ్రీనివాస్ రెడ్డి, చెన్నం శ్రీనివాసరావు , కె నాగేశ్వర్, గీత మల్లికార్జునరావు, వేముల బాలరాజు, వెంకటేశ్వర్లు, పల్లపు రామకృష్ణ పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు రూ. 12వేలు ఆత్మీయ భరోసా అందించాలి

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయనాయుడు**

నేరేడుచర్ల, జూన్ 11/నిజం చెపుతాం న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఉపాధి కూలీలకు రూ.12 వేలు ఆత్మీయ భరోసా వెంటనే అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ దనుంజయనాయుడు డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని తెలగరామయ్య గూడెంలో ఏర్పాటు చేసిన మండల వ్యవసాయ కార్మిక సంఘం సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఎత్తివేయడం కోసం కుట్రలు పన్నుతుందని, ఆ పథకాన్ని పరిరక్షించుకునేందుకు ఐక్య ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉ ందన్నారు. ఉపాధి కూలీలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో సోమగాని వెంకటేశ్వర్ల



అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రావుల సత్యం, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను, సోమగాని ప్రసాద్, యల్లావుల నరేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ పట్టణ పద్మశాలి సంఘం నూతన కమిటీ ఎన్నిక

హుజూర్ నగర్ జూన్ 11 నిజం చెపుతాం న్యూస్ హుజూర్ నగర్ పట్టణ పద్మశాలి సంఘం నూతన అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, హుజూర్నగర్ పద్మశాలి భవన్, మట్టపల్లి అఖిలభారత పద్మశాలి అన్నదాన సత్రం నిర్మాణ కమిటీ కన్వీనర్ చిలువేరు అంజయ్య గార్ల ఆధ్వర్యంలో బుధవారం హుజూర్నగర్ పట్టణంలోని పద్మశాలి భవన్ లో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు బొడ్డు గోవిందరావు గారు మాట్లాడుతూ పట్టణంలో పద్మశాలి ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పద్మశాలి సంగం పూర్తిస్థాయి కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పద్మశాలి కుటుంబాల్లో పేదవారిని గుర్తించి ప్రభుత్వ నుండి పూర్తి సహకారం అదేవిధంగా నూతన కమిటీ ద్వారా కృషి చేస్తామన్నారు.అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శిగా గంజి శివ, కోశాధికారి నామని చంద్రశేఖర్. ఉ పాధ్యక్షులుగా. దీకొండ వెంకటేశ్వర్లు. గుర్రం శ్రీనివాస్ .సంగిశెట్టి వెంకటేశ్వర్లు .కల్వకుంట్ల సైదులు. కొండ రాజేంద్రప్రసాద్. కార్యదర్శులుగా చిన్నం నవీన్. సంగు మల్లేష్ .ముషిని వెంకటేశ్వర్లు .పులిపాటి కిషోర్ గజవెల్లి వెంకటేశ్వర్లు .ముషం రవికుమార్.



సహాయ కార్యదర్శులుగా ముశిని రామయ్య .కొండ హరీష్ అనబత్తుల కృష్ణమూర్తి .దుస్సా శ్రీనివాస్ గందూరి రాజు .గుండేటి వినయ్. గుగ్గిళ్ళ శ్రీనివాస్. ప్రచార కార్యదర్శిగా పిండిపోలు కోటేశ్వరరావు. గౌరవ అధ్యక్షులుగా దీకొండ లక్ష్మీనారాయణ. గౌరవ సలహాదారులుగా భవన నిర్మాణ కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

# మున్సిపాలిటీలోని 11వ వార్డులో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం...

**-మున్సిపల్ కమీషనర్ అశోక్ రెడ్డి.**

నేరేడుచర్ల, జూన్ 11/నిజం చెపుతాం న్యూస్: మున్సిపాలిటీని ఆరద్యంగా తీర్చిదిద్దుకుందాం అని మున్సిపల్ కమీషనర్ యడవల్లి అశోక్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలలో చేపట్టిన 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలోని 11 వార్డులో తడి చెత్త- పొడి చెత్త, ఎరువు తయారీ విధానంపై ర్యాలీ తీసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చెత్తను ఎక్కడ పడితే అక్కడ పడవేయకుండా తడిచెత్త- పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య వాహనల్లో వేయాలని కోరారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉ ంచుకోకపోతే సీజనల్ వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కలిసి పని చేసినప్పుడే పట్టణం సుందరీకరణంగా మారుతుందన్నారు. అనంతరం మురుగు కాల్వలు పూడిక



తీయించారు. నిరుపేద మహిళలను గుర్తించి సమభావన సంఘాలు ఏర్పాటు చేయడానికి సర్వే నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు, మెప్మాలు. ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యుతపెండింగ్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి

హుజూర్ నగర్ జూన్ 11 నిజం చెపుతాం న్యూస్ సంక్షేమపథకాల అమలు కోసం జూన్ 17న రజకుల మహాధర్నా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్లఆశయ్య హుజూర్ నగర్ తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జూన్ 17 హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద రజక వృత్తిదారుల ధర్నా కరపత్ర ఆవిష్కరణ జరిగింది. హుజూర్నగర్ పట్టణానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ రజక అవతల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ళ ఆశయ్య మాట్లాడుతూరజక, నాయి బ్రాహ్మణ వృత్తిదారుల ఉ చిత విద్యుత్తు పథకం పెండింగ్ (బకాయిలు) కరెంటు బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, కరెంట్లోళ్ళ వేధింపులను ఆపాలని, అధిక బిల్లులను రద్దు చేయాలని,ఈ పథకాన్ని కేటగిరీ ఎల్టి2 నుండి ఎల్ టి4 కేటగిరీకి మార్చాలని అలాగే మోడ్రన్ దోభీఘాట్లు నిర్మించాలని,, ఆశయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రజక, నాయి బ్రాహ్మణ వృత్తిదారులకు జీ.వో నెం. 2 ప్రకారం 250 యూనిట్ల ఉచిత విద్యుత్తు పథకం ద్వారా సుమారు 1,12,586 మందికి పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. . కానీ గత సంవత్సర కాలంగా ఉచిత విద్యుత్తు పథకానికి రజకులకు రూ.187 కోట్లు, నాయి బ్రాహ్మణులకు రూ.43కోట్ల పెండింగ్ బకాయి బిల్లులు బడ్జెట్ ను ప్రభుత్వం విద్యుత్ శాఖకు సకాలంలో చెల్లించటం లేదు. అట్టి పెండింగ్ బిల్లులు వేలాదిగా పెరిగిపోవడంతో విద్యుత్ శాఖ అధికారులు గ్రామాల్లో పట్టణాల్లో తక్షణమే బిల్లులు చెల్లించాలని తీవ్రంగా ఒత్తిడి చేస్తున్నారు. కనుక రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో కొన్నిచోట్ల కనెక్షన్లు కూడా కట్ చేస్తామని బెదిరిస్తున్నారు. నేడు సరాసరిగా ఒక్కొక్క వృత్తిదారుడికి 60 నుంచి 70 వేల వరకు కరెంటు బిల్లులు పెండింగులో ఉన్నాయి. వాటిని వెంటనే ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేసి విద్యుత్ శాఖకు పూర్తిగా చెల్లించి (జీరో) బిల్లు అయ్యే విధంగా చేయాలని జూన్ 17న హైదరాబాద్



ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా జరుగుతుంది,పలుమార్లు వృత్తిదారుల సంఘం ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చింది అయినా ప్రభుత్వం రజకుల సమస్యలను పెడచెవిన పెడుతున్నారు. కావున ఈ ధర్నాకు పెద్ద ఎత్తున కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రజక వృత్తిదారుల సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ కోరుట్ల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు సట్టు శ్రీనివాస్, హుజూర్నగర్ పట్టణ లాండ్రీ అసోసియేషన్ అధ్యక్షులు ఇందిరాల నరసయ్య, ఉపాధ్యక్షులు అలవాల అంజి, ప్రధాన కార్యదర్శి ఇందిరాల రాంబాబు అలవాల ఉపేందర్, ఇందిరల పిచ్చయ్య సహాయ కార్యదర్శి, నరసింహారావు కోశాధికారి, చిలకరాజు సైదులు, పూసపాటి నరసింహారావు పగిళ్ల నారాయణ, దుగ్గి నరసింహారావు, కోరుట్ల ప్రసాద్ రజకుల ప్రధాన డిమాండ్ లుఉచిత కరెంట్ బిల్లులు వెంటనే చెల్లించాలి రజకులకు ప్రత్యేక రక్షణ చట్టం అమలు 50 సంవత్సరాల పించను పథకం రజక ప్రమాద భీమా పథకం 94 జీవో ప్రకారం పట్టణాల్లో మోడ్రన్ ధోబిఘాట్ లో నిర్మాణం ప్రారంభం రాజీవ్ యువశక్తి సబ్సిడీ రుణాలు అందరికీ ఇవ్వాలి ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# గంగయ్య కుటుంబానికి పిఆర్టీయు ఆర్ధిక సాయం

నేరేడుచర్ల, జూన్ 11 /నిజం చెపుతాం న్యూస్: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఎర్రగొర్ల గంగయ్య కుటుంభానికి నేరేడుచర్ల పిఆర్టీయు మండలాధ్యక్షుడు యడవెల్లి సత్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో సేకరించిన రూ.5500 నగదును గంగయ్య సతీమని పుష్పలతకు బుధవారం ఎంఈవో సత్యనారాయణ రెడ్డి, పీఆర్టీయు సంఘం సీనియర్ నాయకుడు చల్లా ప్రభాకర్ రెడ్డి చేతులమీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయు నాయకులు మాతంగి సైదులు, చందమళ్ల వెంకన్న, కందుల సైదులు, మామిళ్ల శ్రీనివాస్ రెడ్డి, కీసర ప్రసాద్, సత్యనారాయణ రెడ్డి, కృష్ణయ్య, సత్యనారాయణ, విజయ్కుమార్, ప్రశాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల 564 మార్కులు సాధించిన దామరచర్ల ప్రణతికి.

**- కలెక్టర్ తేజస్ నందన్ లాల్ వారి చేతుల మీదుగా సత్కారం .**

సూర్యాపేట నేరేడుచర్ల జూన్ 11(నిజం చెపుతాం న్యూస్): %ూాజ% ఫలితాల్లో 564 మార్కులతో నేరేడుచర్ల మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ప్రథమస్థానంలో నిలిచిన దిర్శించర్ల జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థిని దామరచర్ల ప్రణవికి జిల్లా కలెక్టర్ గారి చేతులమీదుగా కలెక్టరేట్ సూర్యాపేట నందు సత్కారం జరిపారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి పొట్లూరి సత్యనారాయణరెడ్డి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు పాప తండ్రి గారు దామరచర్ల




రవి కటికర్ల కొండలు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో ఉత్తమ పాఠశాలగా అమరవరం

హుజూర్నగర్ జూన్ 11 నిజం చెపుతాం న్యూస్హుజూర్నగర్ మండలం అమరవరం గ్రామముజిల్లాలోనే ఉత్తమ ప్రాథమిక పాఠశాలగా అమరవరం ప్రాథమిక పాఠశాల ఎంపిక. ఈరోజు జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్లో జరిగిన బడిబాట రివ్యూ మీటింగ్ లో 2024-25 విద్యా సంవత్సరానికి గాను చక్కటి పనితీరు మరియు విద్యార్థుల ప్రగతిని రూపొందించినందుకు గాను



మీదుగా మెమొంటో, సన్మాన పత్రములతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం చాలా చక్కగా విద్యార్థులకు గుణాత్మక విద్యను అందిస్తున్నారని, బోధన, బోధ నేత అంశాలు, వసతులు, క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని కొనియాడారు. బడిబాట కార్యక్రమాన్ని కూడా చాలా సక్రమంగా నర్వహిస్తున్నారన్నారు.మండలంలోని

జిల్లాలోనే అమరవరం పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాల ఉత్తమ పాఠశాలగా తృతీయ స్థానం పొందింది. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ ,మండల విద్యాధికారి సైదా నాయక్ మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పెనుగొండ శ్రీనివాస్ సమక్షంలో పాఠశాల హెచ్ఎం శానం గోవర్ధన్ కలెక్టర్ చేతుల ఉపాధ్యాయ సంఘాల నేతలు కూడా వర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విజయ్ కుమార్, పురుషోత్తమ రావు, సోమశేఖర్, నాగరాజు, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వజ్రమ్మ పాల్గొన్నారు

# అమ్మ ఒడి అంగన్వాడి...

**- అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలను చేర్పించండి.పోషక ఆహార లోపాన్ని లేకుండా చూసుకోండి**

గరిడేపల్లి జూన్ 11 (నిజం చెబుతాం)రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలను ప్రత్యేక దృష్టితో చూస్తూ, అంగన్వాడీల బలోపేతానికి అధిక నిధులను కేటాయిస్తున్నందున సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై వున్నదని అంగన్వాడీ టీచర్ పోకల వెంకమ్మ అన్నారు. బుధవారం రోజు జరిగిన కార్యక్రమంలో గానుగబండ గ్రామం లో అంగన్వాడీ బడి బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడీలలో పిల్లలను చేర్పించడం ద్వారా అనేక రకాల ప్రయోజనం పిల్లలకు కలుగుతుందని, అంగన్వాడీ ల ద్వారా ప్రతి రోజు పిల్లలకు పౌష్టిక ఆహారం ఇస్తారని, పౌష్టికహారం తీసుకోవడం ద్వారా పిల్లలలో పోషకాహారం లోపం



లేకుండా చూసుకోవచ్చునని, నర్సరీ విద్యను కూడా అందిస్తున్నందున అర్హులైన పిల్లలను అందరిని అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని ఆమె తల్లి తండ్రులను కోరారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్ పోకల వెంకమ్మ, అమరావరపు సత్యవతి, జంగం అనిత, ఏఎన్ఎం శాంత, ఆశా కాంతమ్మ, పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# భూభారత్ చట్టం లో రెవిన్యూసదస్సులు...

హుజూర్నగర్ జూన్ 11 నిజం చెపుతాం న్యూస్  హుజూర్నగర్ మండలం లింగగిరి లో ఆఖరి రోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగినది. ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వంకొత్తగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలో భాగంగా రైతులకు భూ సమస్యలు ఏమైనా ఉన్న పట్టా కాని భూములు ఉన్న అగ్రిమెంట్లు కొని పట్టాకాని యెడల వాటిని  ఇప్పుడు దరఖాస్తులు చేసుకుంటే 45 రోజులలో పరిశీలించి మీకు పట్టా చేస్తాము అని అన్నారు ఈరోజు 147 దరఖాస్తులు వచ్చినవి వాటిని పరిశీలించి మీకు సమాచారం తెలియజేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ తోపాటు ఎంపీడీవో లావణ్య డిటి నాగేందర్ ఆర్ ఐ శ్రీనివాస్ రికార్డ్ అసిస్టెంట్లు మేకపోతుల శ్రీను విజయలక్ష్మి నాగమ్మ విజయ్ కుమార్




మరియు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు అత్యధికంగా పాల్గొని సభను విజయవంతం చేసినారు

# తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గారికి మద్దతుగా నారాయణఖేడ్ బిఆర్ఎస్ నాయకులు





సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 11(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారి ఆదేశానుసారం బుధవారం రోజు బూర్గుల రామకృష్ణ భవన్లో తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారిని కాలేశ్వరం కమిషన్ విచారించే క్రమంలో వారికి మద్దతుగా  నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి టిఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు.
బిఆర్కే భవన్ వద్ద  నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి,జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావు కేసీఆర్ గారికి మద్దతుగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్,పండరి, ఖేడ్ పట్టణ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మాజీ సర్పంచులు రవీందర్, రవి, రాజు నాయక్,రాజు, ప్రసాద్, మాజీ ఎంపీటీసీ భూపాల్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, యువత అధ్యక్షులు మచ్చేందర్, నాయకులు వెంకట్ రెడ్డి, చింటూ నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

# జాతీయ లోక్ అదాలత్ - జూన్ 14, 2025

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 11(నిజం చెపుతాం)ఈ నెల జూన్ 14, 2025 (శనివారం)న జాతీయ లోక్ అదాలత్ రాష్ట్రవ్యాప్తంగా, సంగారెడ్డి జిల్లాలోని న్యాయస్థానాల్లో నిర్వహించబడుతోంది. ఇందులో భాగంగా నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కొన్ని కేసులు ు ముఖ్యంగా ట్రాఫిక్ చలాన్లు, చిన్నపాటి ఫిర్యాదులు, పౌర వివాదాలు పరస్పర ఒప్పందం ద్వారా త్వరితంగా పరిష్కరించబడతాయి. ఈ లోక్ అదాలత్ ద్వారా కేసులు తక్కువ



ఖర్చుతో, తక్కువ సమయంలో, సులభంగా పరిష్కారమవుతాయి. కేసు పరిష్కారం అయిన వెంటనే న్యాయబద్ధమైన తీర్పులు ఇవ్వబడతాయి. ప్రజల సమయాన్ని, ఖర్చును ఆదా చేసే ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ సందర్భంగా, తమకు ఉన్న చలాన్లు, ఇతర కేసులు గురించి సమాచారం తెలుసుకోవడానికి నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని కోరుతున్నాము. సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్నారాయణఖేడ్ పోలీస్ స్టేషన్సంగారెడ్డి జిల్లా

# గుండెపోటుతో ఆసుపత్రిలో చేరిన కుర్మ శ్రీకాంత్ ను ఆసుపత్రికి వెళ్లి ధైర్యం చెప్పిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుమ్మరి పరమేష్

సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ ప్రతినిధి జూన్ 11(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మండలం తుర్కాపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కుర్మ  కిష్టగొండ  గారి కుమారుడు  కుర్మ శ్రీకాంత్  గుండెపోటు తో మదీనా గూడా లోని శ్రీకర్  ఆసుపత్రిలో చేరిన విషయం తెలుసుకొని బుధవారం ఆసుపత్రికి వెళ్ళి యోగ క్షేమాలు అడిగి ధైర్యం చెప్పిన నారాయణఖేడ్ బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు,తుర్కపల్లి తాజా మాజీ సర్పంచ్ కుమ్మరి పరమేష్ వారితో పాటు పండరి, టౌన్ పార్టీ అధ్యక్షులు నగేష్ సెట్, మల్గొడ,రవి, నారాయణఖేడ్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు చింటు నరేష్ గౌడ్ తదీతరులు ఉన్నారు.



# కాళేశ్వరం కమిషన్ విచారణలో భాగంగా  నేడ బి ఆర్ ఎస్ భవన్ కు విచ్చేసిన , మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కి మద్దతుగా పార్టీ



అంబర్పేట్: జూన్11( నిజం చెపుతాం) సందర్భంగా కేటీఆర్ కి మద్దతుగా పార్టీకి పిలుపుమేరకు అంబర్ పేట నియోజకవర్గ ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్  ఆదేశాల మేరకు లిఅంబర్ పెట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్  ఆధ్వర్యంలో డివిజన్ నుండి పెద్ద ఎత్తున పార్టీశేణులు,నాయకులు,అభిమానులు,యువకులు,మహిళలు  తరలి వెళ్లడం జరిగింది ఈ సందర్భంగా కార్పొరేటర్ మీడియాతో మాట్లాడుతూ కాళేశ్వరం జల కలతో తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత కెసిఆర్ ది, కాంగ్రెస్,బిజెపి పార్టీలు కుమ్మక్కై కేసీఆర్ ని బద్నాం చేసే కుట్ర చేస్తున్నారు,అప్పటి మంత్రివర్గం ఆమోదంతోనే కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం జరిగింది,కాంగ్రెస్ పార్టీ కుటిల రాజకీయాలను తెలంగాణ ప్రజలు గమనిస్తూనే ఉన్నారు అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అంబర్పేట్ డివిజన్ అధ్యక్షుడు సిద్దార్థ ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి జాఫర్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు మైనార్టీ నాయకులు పార్టీ అనుబంధ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం: శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్...

శేరిలింగంపల్లి, జూన్ 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ప్రజా సమస్యలను తీర్చడమే లక్ష్యంగా డివిజన్లో పర్యటిస్తున్నామని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్  అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల గచ్చిబౌలి విలేజ్ స్ట్రీట్ నెం. 2, స్ట్రీట్ నెం. 3 లో జిహెచ్ఎంసీ ఇంజనీరింగ్ సెక్షన్ ఏఈ భాస్కర్ మరియు స్థానిక నాయకులతో కలిసి స్థానికంగా నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై పర్యటించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. శేరిలింగంపల్లి డివిజన్ సమగ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని, దశల వారీగా అభివృద్ధి పనులు చేపడతామని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఆయా కాలనీల్లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను, సమస్యలను పరిగణలోకి తీసుకొని, వారి విజ్ఞప్తి మేరకు కాలనీలలో స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ పరిష్కరించేలా కృషి చేస్తున్నామని అన్నారు. డ్రైనేజీ, రోడ్లు, మంచి నీరు, విద్యుత్ దీపాలు వంటి మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తామని




తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నందు సింగ్, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, గచ్చిబౌలి విలేజ్ ప్రెసిడెంట్ సయ్యద్ నయీమ్, సత్తార్, అర్జున్, సత్యనారాయణ, సదానంద్, ఇబ్రహీం, ముకేష్ సింగ్, విజయ్ సింగ్, గణేష్, ప్రకాష్, చరణ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ అంటే తెలంగాణ ప్రజల గుండె చప్పుడు మారబోయిన రవి యాదవ్.

శేరిలింగంపల్లి, జూన్ 11 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ నుండి బిఆర్ఎస్ సైనికులతో కలిసి రవి యాదవ్ మాట్లాడుతూ కాళేశ్వరంపై కమిషన్ విచారణకు మద్దతుగా 30 నుండి 40 పైగా బిఆర్ఎస్ కార్యకర్తలతో బయలుదేరారు. కేసిఆర్ అంటే తెలంగాణ ప్రజల గుండె సప్పుడు అలాంటింది తప్పుడు ఆరోపణలు చేస్తూ మా మనోభావాలు దెబ్బతీయడం ఇది సరైన పద్ధతి కాదు అని ప్రభుత్వానికి చెప్పడం జరుగుతుంది. కేసిఆర్ కాళేశ్వరంపై కమిషన్ విచారణకు హాజరైన మన తెలంగాణ తొలి ముఖ్యమంత్రివర్యులు, తెలంగాణ బాపు  కేసీఆర్ కి సంఘీభావంగా బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న మారబోయిన రవి యాదవ్ గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ శేరిలింగంపల్లి నియోజకవర్గం. బీఆర్కే భవన్ వద్దకు చేరుకున్న శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకలు, మహిళా నాయకలు, అభిమానాలు, కార్యకర్తలు ..





# భూమిని కొనుగోలు చేసే ఇల్లు నిర్మించుకున్నం

**- మాపై అసత్య ఆరోపణలు మానుకోవాలి...**

మాడ్గుల జూన్ 11 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఫిరోజ్ నగర్ గ్రామానికి చెందిన కొప్పుల జంగయ్య,బన్నె పర్వతాలు గత కొన్ని సంవత్సరాల క్రితం సర్వే నెంబర్ 479లో అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దగ్గర ఒక్కొక్కరం నాలుగు గుంటల భూమిని కొనుగోలు చేసి ఇల్లు నిర్మించుకుంటున్నామని వారు చెప్పారు. ఈ సందర్భంగా  వారు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం ఈ భూమిని కొనుగోలు చేసే మాకు ఇల్లు లేక గత రెండు సంవత్సరాల క్రితమే నిర్మించుకుంటే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఓర్వలేక మా మీద కక్షగట్టి లేనిపోని ఆరోపణలు చేయడం వారికి తగదని వారన్నారు. మేము దౌర్జన్యంగా, అన్యాయంగా,అక్రమంగా ఎలాంటి నిర్మాణాలు



చేపట్టడం లేదని వారు వాపోయారు. మాపై లేనిపోని ఆరోపణలు చేసే ముందు మీరు చేసే పనులపైపునరాలోచించుకోవాలని వారు సందర్భంగా గుర్తు చేశారు.

# బాధిత కుటుంబానికి చేయూత

మాడ్గుల జూన్ 11 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని సుద్దపల్లి గ్రామానికి చెందిన అరేకంటి యాదమ్మ ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. విషయం స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ట్రస్ట్ సభ్యుల ద్వారా ఆయన సమకూర్చిన  3వేల రూపాయలను బాధిత కుటుంబానికి మంగళవారం అందజేశారు. అదేవిధంగా గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు కొప్పుల శ్రీరాములు గౌడ్ 25 కేజీల బియ్యం,పందుల మహేష్ గౌడ్ 50 కేజీల బియ్యం మృతురాలు కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ గ్యార వెంకటయ్య,రమేష్,గ్యార మహేందర్,విజయ్, శ్రీకాంత్



తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు

పాలేరు, జూన్ 11( నిజం చెపుతాం న్యూస్ ) ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం సురేపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ తోట వీరబాబు- మరియమ్మ, మరియు ఊటుకూరు గోపి గృహాలకి సుద్దేపల్లి గ్రామానికి చెందిన ఇందిరమ్మ కమిటీ సభ్యులు చేతులమీదుగా ముగ్గులు పోసి  శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, “మాట తప్పని” “మడిన తప్పని” రేవంత్ సర్కార్ ఈ తెలంగాణ రాష్ట్రంలో నివసిస్తున్న బీద, మధ్యతరగతి, కుటుంబాల వారి చిరకాల, కల  నెరవేర్చాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ సొంత గృహం కలిగి ఉండాలని, ఈ రాష్ట్రంలో ఎవరు కూడా గృహం లేకుండా ఉండకూడదని, సుదీర్ఘ ఆలోచన చేసి ఇందిరమ్మ గృహ నిర్మాణం పథకం ప్రవేశపెట్టి, మన తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణం, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహాయ సహకారాలతో ఈ



నియోజకవర్గంలో అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశారని, ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారు నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లో  ప్రశాంతంగా జీవించాలని వారు కోరారు.

# ప్రజల వద్దకే 'రెవెన్యూ' వ్యవస్థ...





### - రెవిన్యూ డివిజనల్ అధికారి గరిడే నరసింహారావు

పాలేరు, జూన్ 11 ( నిజం చెపుతాం న్యూస్ ముదిగొండ మండలం మేడేపల్లి, పమ్మి లో రెవెన్యూ సదస్సుల తనిఖీ - దరఖాస్తుల స్వీకరణ కొత్త రెవెన్యూ చట్టం భూభారతితో సమస్యలకు చెక్కత్త రెవెన్యూ చట్టం భూభారతి అమలులో భాగంగా రాష్ట్రమంతటా రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని భూభారతిని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లే ఉద్దేశంతో ఆయా గ్రామాల్లో సదస్సులకు శ్రీకారం చుడుతున్నామని ఖమ్మం జిల్లా రెవిన్యూ డివిజనల్ అధికారి గరిడే నరసింహారావు అన్నారు ముదిగొండ మండలం మేడేపల్లి, పమ్మి గ్రామాలలో జరిగిన రెవెన్యూ సదస్సుకు ఆర్డీవో హాజరయ్యారు. స్థానిక తహసిల్దార్ సునీతా ఎలిజబెత్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి భూభారతి చట్టం 2025 పై అవగాహన సదస్సులు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డిఓ గ్రామస్తులను,రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. ఏడాదిలోపు భూ ప్రక్షాళన పూర్తి చేయాలని నిర్ణయించిన సర్కార్, ప్రతి కమతానికి సరిహద్దులతో కూడిన మ్యాప్‌ను అందుబాటులోకి తీసుకురానుందనీ గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను పునరుద్ధరించడంతో పాటు సర్వేయర్ల సంఖ్యను పెంచేందుకు ప్రభుత్వం కసరత్తు కొనసాగుతోందన్నారు. భూభారతి సదస్సులు - ప్రజల వద్దకే రెవెన్యూ నినాదంతో సమస్యల పరిష్కారం చేసేందుకు అధికారులు గ్రామాలకే వస్తున్నారని అన్నారు. అనేక సంఖ్యలో ఉన్న ధరణి సమస్యలతో పాటు ఇతర భూ సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఆర్డీఓ స్పష్టం చేశారు. కొత్త రెవెన్యూ చట్టం భూ భారతిపై అవగాహన కల్పించడంతో పాటు పైసా ఖర్చు లేకుండా భూ సమస్యల తక్షణ పరిష్కారానికి సదస్సులు వేదిక కానున్నాయనీ వివరించారు. అనంతరం రైతుల వద్దనుంచి దరఖాస్తులను స్వీకరించారు. భూ పరిపాలనను సదస్సుల ద్వారా ప్రజల వద్దకే రెవిన్యూ వ్యవస్థను తీసుకెళ్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సునీతా ఎలిజబెత్, నాయబ్ తహశీల్దార్ లక్ష్మి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు ప్రసన్న కుమార్, వహీదా సుల్తానా, జూనియర్ అసిస్టెంట్లు జ్యోతి రవీంద్ర, అబ్బాస్, జాన్ పాషా, రమా దేవి,ఆపరేటర్ ప్రవీణ్ ఆయా గ్రామ పంచాయితీల కార్యదర్శులు, రైతులు, యువకులు, మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# ఖమ్మం జిల్లాలో మతికేపల్లి మార్కెట్ యార్డు ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్

పాలేరు, జూన్ 11( నిజం చెపుతాం న్యూస్ ) మంత్రులు భట్టి తుమ్మల చొరవతో చింతకాని ముదిగొండ మండలాలతో కలిపి మతికేపల్లి మార్కెట్ యార్డు ఏర్పాటు చేశారు.వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో ఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఖమ్మం జిల్లాలోని ఖమ్మం నేలకొండపల్లి మార్కెట్ యార్డుల విభజన ద్వారా చింతకాని మరియు ముదిగొండ మండలాలతో మతికేపల్లి మార్కెట్ యార్డును ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో మార్కెట్ యార్డు సదుపాయం లేనందువలన మొక్కజొన్న పత్తి మరియు ఇతర పంటలను రైతులు ప్రైవేట్ దళారులకు అమ్ముకునేవారని కాని ఇప్పుడు మతికేపల్లి మార్కెట్ యార్డును ఏర్పాటు చేయడం ద్వారా రైతులు తమ పంటను గిట్టుబాటు ధరకు అమ్ముకునే అవకాశం కలుగుతుందని తెలిపారు. ఈ ప్రాంతంలో మార్కెట్ యార్డు ఏర్పాటు చేస్తే ఖమ్మం నేలకొండపల్లికి పోయే అవసరం తప్పుతుందని దూరం తగ్గిపోవడం వలన రైతులు తమ ఉత్పత్తులు అమ్ముకోవడానికి దళారుల వద్దకు



వెళ్లడం తగ్గడమే కాకుండా రవాణా ఖర్చులు కూడా తప్పుతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు. మతికేపల్లి మార్కెట్ యార్డు ఏర్పాటుతో ముదిగొండ మండలంలో ఉన్న పత్తి మిల్లులు చైనా కారం మిల్లు సైతం మత్కేపల్లి మార్కెట్ పరిధిలోకి వెళ్తున్నాయి. దీంతో నేలకొండపల్లి వ్యవసాయం మార్కెట్ కు గణనీయంగా ఆదాయం తగ్గే అవకాశం ఉంది.

# పిల్లలను పనిలో పెట్టుకోవడం వారికి సాయం చేయడం కాదు





### - 'దక్షిణాది రాష్ట్రాల్లో క్రై 3 రోజుల క్యాంపెయిన్

బోనకల్, జూన్ 11 నిజం చెపుతాం:దక్షిణ భారత రాష్ట్రాలలోని తన ప్రాజెక్ట్ ప్రాంతాలలో క్రై క్షేత్రస్థాయి పరిశీలనలో వెల్లడైన సమాచారం ప్రకారం.. 6 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలలో సుమారు 16% మంది పూర్తి సమయం లేదా పాక్షిక సమయం పనులు చేస్తున్నారు. ఇది వారి విద్య, రక్షణ హక్కులను హరించడమేనని చైల్డ్ రైట్స్ అండ్ యు స్వచ్ఛంద సంస్థ ఆందోళన వ్యక్తం చేసింది.హైదరాబాద్, జూన్ 10, 2025: ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం (జూన్ 12) సందర్భంగా క్రై - చైల్డ్ రైట్స్ అండ్ యు "పిల్లలను పనిలో పెట్టుకోవడం.. వారికి సాయం చేయడం కాదు" అనే నినాదంతో ఈ నెల 10వ తేదీ నుండి మూడు రోజుల క్యాంపెయిన్ ప్రారంభించింది.'ఇబ్బందుల్లో ఉన్న చిన్నారులకు ఉపాధి కల్పించడం ద్వారా వారికి సాయం చేస్తున్నామ'నే భావన సరికాదని, నిజానికి అలా పనిలో పెట్టుకోవడం చిన్నారుల సహజ హక్కులను హరించి, వారిని దోపిడీకి గురిచేయడమేనని చెప్తూ.. ఐదు రాష్ట్రాలు, ఒక కేంద్ర పాలిత ప్రాంతంలోని 16 జిల్లాలు 350 గ్రామాలలో క్రై ఈ క్యాంపెయిన్ నిర్వహిస్తోంది. స్థానిక సమాజాలు, పాఠశాలలు, స్థానిక పరిపాలనా వ్యవస్థలను ఇందులో భాగస్వాములను చేస్తోంది. బాలకార్మికత దుష్ప్రభావాలపై అవగాహన పెంచడం, చిన్నారులను సాధికారం చేయడం, ప్రస్తుతం పని చేస్తున్న పిల్లలను గుర్తించడం, ప్రభుత్వ యంత్రాంగాల సహకారంతో వారిని రక్షించడం, అలాగే బాలకార్మికతను నివారించడానికి స్థానిక రక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడంపై ఈ క్యాంపెయిన్ దృష్టి కేంద్రీకరించింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ ముత్తారపు కరుణ, ఎస్కే లాల్ బి, గ్రామ ప్రజలు, పిల్లలు పాల్గొన్నారు

# అమ్మ మాటు అంగన్వాడి బాట కార్యక్రమం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం బండారుగూడెం - 5- అంగన్ వాడి కేంద్రం పరిధిలో నిర్వహించడం జరిగినది సిడిపిఓ జయలక్ష్మి మాట్లాడుతూ 3 సం/నిండిన చిన్నారు లను అంగన్వాడికి జాయినింగ్



చేసుకోవడం చిన్నారులకు పూర్వప్రాథమిక విద్య లో అక్షరాలు అంకెల ఇంగ్లీష్ అక్షరాలు కూడా అంగన్ వాడి కేంద్రం లో నేర్పించబడును అమ్మ ప్రేమ లో చిన్నారులను చుస్తాము ఈ కార్య క్రమానికి సిడిపిడి జయలక్ష్మి సూపర్ వైజర్ హమియా వద్ద టీచర్ కుమారి ఆయా శారద ఏఎన్ఎం ఎంఐ హెచ్ వి తల్లులు కిషోర బాలకలు పాల్గోన్నారు.

# అంగన్వాడీలు పసిపిల్లలకు అమ్మ ఒడి వంటిది





### - సూపర్వైజర్ చంద్రకళ

భద్రాచలం జూన్ 11 నిజం చెపుతాం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:మూడేళ్లు నిండిన పసిపిల్లలకు అంగన్వాడీ కేంద్రాలు అమ్మ ఒడిలా పనిచేస్తున్నాయని సూపర్వైజర్ చంద్రకళ అన్నారు. అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం భద్రాచలం పట్టణమ్ లోని జగదీష్ కాలనీ 1, ఆదర్శ నగర్, ఎన్ టీ ఆర్ కాలనీ అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించినటువంటి కార్యక్రమంలో వారు పాల్గొని ఇంటింటి కి వెళ్లి మూడేళ్ల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వం అందజేసి సదుపాయాలు సౌకర్యాలు ఆహారం ఆరోగ్యం ప్రాథమిక విద్య అంశాలను వివరించారు. అలాగే దుమ్ముగూడెం ప్రాజెక్ట్ శాంతి నగర్ శాంతి నగర్ కాలనీ లో కూడా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జ్యోతి, ప్రమీల, పద్మ, ఝాన్సీ మేరీ, విశాలి స్థానికులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే వారిపై కఠిన చర్యలు..

### - విత్తన దుకాణాల్ని తనిఖీ చేసిన మధిర ఏ డి ఏ శ్రీ విజయ చంద్ర.

మధిర జూన్ 11. నిజం చెపుతాం: విత్తన దుకాణాలు సంబంధించి స్టాక్ రిజిస్టర్, ఫార్మర్ సేల్ రిజిస్టర్, బిల్ బుక్, ఇన్ వాయిస్, జీవోటీలను పరిశీలించడం జరిగింది. స్టాక్ బోర్డ్ తప్పనిసరిగా ప్రతిరోజు అప్డేట్ చేయాలి, తప్పనిసరిగా రైతులందరితో బిల్ బుక్ లో సంతకం తీసుకోవాలి అని చెప్పారు. విత్తనాలు కొన్న రైతులందరూ తప్పనిసరిగా బిల్ తీసుకొని వారి వద్ద సీజన్ ముగిసే వరకు ఉంచుకోవాలని చెప్పారు. అక్కడే ఉన్న రైతులతో మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా లైసెన్స్ ఉన్న దుకాణాల్లో మాత్రమే విత్తనాల కొనుగోలు చేయాలని, ఎవరైనా లూస్ విత్తనాలు అమ్ముతున్నట్లు సమాచారం వస్తే అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ కి తెలియజేయమన్నారు బీటీ త్రీ విత్తనాలు వాడక నిషేధించడం



జరిగింది అటువంటి విత్తనాలు ఎవరైనా వాడుతున్న అమ్ముతున్న అటువంటి వారిపై చర్య తీసుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మధిర అగ్రికల్చర్ ఆఫీసర్ సాయి దీక్షిత్ పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలి...

### - ఎయిడ్ సంస్థ మండల కమిటీ ఆర్గనైజర్ నాగుల జ్యోతి,
### - అంగన్వాడీ కార్యకర్తలు విద్యాశాఖ అధికారులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: మణుగూరు, జూన్ 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంబాల కార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని ఉపాధ్యాయురాలు శ్రీజ పేర్కొన్నారు. మణుగూరులోని పద్మగూడెం యు.పి.ఎస్ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ, "బాల కార్మిక వ్యవస్థ ఒక సాంఘిక దురాచారం. దీని వల్ల పిల్లల భవిష్యత్తు ప్రమాదంలో పడుతుంది" అని తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, బడికి వెళ్లని పిల్లలందరినీ పాఠశాలలో చేర్పించి, బాల కార్మికులు లేని మండలంగా మణుగూరును తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎయిడ్ సంస్థ మండల కమిటీ ఆర్గనైజర్ నాగుల జ్యోతి, అంగన్వాడీ కార్యకర్తలు, విద్యా శాఖ




అధికారులుపాల్గొన్నారుబాలల హక్కులపై చట్టాలు, మధ్యాహ్న భోజన పథక నిర్వహణ, బాలల అక్రమ రవాణా నిషేధం వంటి అంశాలపై ప్రధానోపాధ్యాయులు, మెనూ ఏజెన్సీ నిర్వాహకులకు అవగాహన కల్పించారు. కార్యక్రమం ద్వారా పిల్లల తల్లిదండ్రులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, అధికారులు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనలో భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేబట్టిన జయశంకర్ బడిబాట

### - ప్రధానోపాధ్యాయులు ఎం విష్ణు,
### - ఉపాధ్యాయులు పి వెంకటేశ్వర్లు, వై పుష్పకళ, ఎస్ చంద్రకళ

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేబట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం లో భాగంగా ఈరోజు (ఎంపియుపిఎస్) చిక్కుడుగుంట వారు ఇంటింటి సర్వే మరియు ప్రచారం లో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నిర్వహించడం మరియు బడి ఈడు పిల్లలను గుర్తించడం జరిగింది. బడి ఈడు పిల్లలందరినీ తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని కోరడం జరిగినది. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, ఏక రూప దుస్తులు, ఉదయం రాగి జావ, మధ్యాహ్న భోజనం అందిస్తుంది అని వివరించి చెప్పడం జరిగింది. అలాగే




పాఠశాలలో ఇంగ్లీషు మీడియం తో పాటు ఈ విద్య సంవత్సరం నుండి ఏఐ పాఠాలు కూడా మొదలు పెట్టడం జరుగుతుంది అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం విష్ణు, ఉపాధ్యాయులు పి వెంకటేశ్వర్లు, వై పుష్పకళ, ఎస్ చంద్రకళ పాల్గొనడం జరిగింది.

# నీటి పైప్ లైన్ కొత్త వాల్ ఏపించిన మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 11 (నిజం చెపుతాం)కొన్ని సంవత్సరాల నుంచి దేగవాడ నందు న్యూ అమర్ టెంట్ హౌస్ ముందు నీటి పైప్ లైన్ వాల్ లిగేజ్ కావడంతో నీళ్లు వృధా కావడంతో ప్రజలు రోడ్డు మీద ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నందుకు ముస్లిం ఏక్తా సంగం అధ్యక్షులు షేక్ ముజాహిద్ మున్సిపల్ కమిషనర్ ,మున్సిపల్ డి హరి మోహన్ గౌడ్ కి



ఫిర్యాదు చేసినా వెంటనే మున్సిపల్ సిబ్బంది స్పందించి నీటి కొత్త వాల్ వేయడం జరిగింది. ఇప్పటివరకు ఎన్నో కమిషనర్లు డీలు వచ్చిన ఈ పనిని చేయలేకపోయారు కానీ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్ డి హరి మోహన్ గౌడ్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడం జరిగింది. ఇలానే అధికారులు తమ యొక్క బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తే ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఉంటదని ముస్లిం ఏక్తా సంఘం అధ్యక్షుడు షేక్ ముజాహిద్ తెలిపారు.

# దేశంలో కమ్యూనిస్టుల వల్లనే హక్కులు వచ్చాయి

**- సిపిఐ బోనకల్ మండల 17వ మహాసభలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు.**

బోనకల్ జూన్ 11. నిజం చెపుతాం భారతదేశంలో స్వాతంత్రానికి ముందు స్వాతంత్రం తరువాత కార్మికులకు, కర్షకులకు ప్రజలకు హక్కులు సాధించి పెట్టడంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ తో పాటు ఇతర కమ్యూనిస్టు పార్టీలు కీలకపాత్ర పోషించాయని సిపిఐ జాతీయ సమితి భాగం హేమంతరావు కొనియాడారు. సిపిఐ బోనకల్ మండల మహాసభ అమరజీవి జక్కా నాగభూషణం ప్రాంగణం ముష్టికుంట్ల గ్రామంలో ఆకిన పవన్, ఏలూరి రమేష్ ల అధ్యక్షతన జరిగింది. తోలుత మహాసభల ప్రారంభ సూచకంగా ఏర్పాటుచేసిన అరుణ పతాకాన్ని బత్తినేని నీరజ ఆవిష్కరించారు. అమరవీరుల స్మారక స్థూపానికి పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి లు నివాళులర్పించారు. అనంతరం భాగం హేమంతరావు మాట్లాడుతూ వంద సంవత్సరాల కాలంలో సిపిఐ పార్టీ లేదా కమ్యూనిస్టు పార్టీలు దేశానికి ఏం చేశాయని కొంతమంది అవివేకులు కళ్ళున్నా చూడలేని కబోదులు మాట్లాడుతున్నారని ప్రస్తుత యువతకు కూడా కమ్యూనిస్టు పార్టీ తెలియజెప్పాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వాతంత్రం అనంతరం కూడా ప్రజల కార్మిక కర్షక హక్కుల కోసం అనునిత్యం పోరాటం చేస్తున్న పార్టీ సిపిఐ అన్నారు. సిపిఐ తో పాటు ఇతర కమ్యూనిస్టు పార్టీలు కలిసి పోరాటం చేయటం వల్లనే దేశంలో జమీందారులు జాకీర్దారుల పటేల్ పట్వారి ల వ్యవస్థలు రద్దయ్య అన్నారు. ఆ వ్యవస్థలో రద్దవటం కారణంగా ఎంతోమంది భూమిలేని కౌలు రైతులకు భూమి లభించింది అన్నారు. కార్మికులందరూ కమ్యూనిస్టు పార్టీల అందరితో ముఖ్యంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో చెప్పిన పోరాటాల ఫలితంగా 44 కార్మిక హక్కు చట్టాలను సాధించుకున్నాయన్నారు. స్వాతంత్రం అనంతరం కూడా ఇన్ని సంవత్సరాల పాటు దేశంలో రాచరిక వ్యవస్థ నడిచిందనటానికి నాటి నిజాం రాజును అప్పటి కేంద్ర ప్రభుత్వం రాజ్ ప్రముఖ్ గా నియమించటమేనన్నారు. అటువంటి రూపుమాపటానికి సిపిఐ చేసిన పోరాటం అజరామరం అన్నారు. దేశ స్వాతంత్రం తో పాటు దేశంలోని ప్రజల హక్కులను ఆస్తులను పరిరక్షించడానికి సిపిఐ చేసిన పోరాటం నేటి యువత తప్పక తెలుసుకోవాలన్నారు. ఇల్లు కావాలని అడిగింది కమ్యూనిస్టులే – జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ పేద ప్రజలకు ఇల్లు కట్టించాలని మొట్టమొదటిసారి అసెంబ్లీలో ప్రస్తావించింది కమ్యూనిస్టులేనని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ అన్నారు. 1973వ సంవత్సరంలో ప్రతిపక్ష నేతగా ఉన్న సిపిఐ శాసనసభ్యులు మహమ్మద్ రజబ్ అలీ అసెంబ్లీలో పేదలకు ఇల్లు కట్టించడానికి 5,000 రూపాయలను మంజూరు చేయాలని అడగగా అప్పటి ముఖ్యమంత్రి జలగం వెంగళరావు ఒప్పుకున్నారని ఆయన తెలిపారు. అలా కమ్యూనిస్టులు అడిగిన 5000 నుండి ఈరోజు 5 లక్షల వరకు ఇల్లు కట్టుకోవడానికి ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తుందంటే అది కమ్యూనిస్టులు చలవేనన్నారు. 2006వ సంవత్సరంలో రైతుల రుణమాఫీలు చేయాలని బ్యాంకులు ఎదుట సిపిఐ ఆధ్వర్యంలో 48 గంటల పాటు ఆందోళన కార్యక్రమం చేస్తే అవహేళన చేశారని, రైతుల రుణాలు మాఫీ ఎలా చేస్తారని అప్పటి ప్రభుత్వ పెద్దలు ఎద్దేవా చేశారన్నారు. బడా పెట్టుబడిదారులకు రుణాల మాఫీ చేసినప్పుడు దేశానికి అన్నం పెట్టే రైతన్న బ్యాంకు రుణమాఫీ ఎందుకు చేయకూడదని ప్రశ్నించగా తోలుత 25 వేల రూపాయల రుణమాఫీ చేయటానికి అప్పటి ప్రభుత్వాలు ముందుకు వచ్చాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి మాట్లాడుతూలి




కమ్యూనిస్టు పార్టీలకు ముష్టికుంట్ల నిలయంగా ఉందన్నారు. దాదాపు 50 సంవత్సరాలు పాటు ఈ గ్రామాన్ని కమ్యూనిస్టులే ఫలించిన సంగతి ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. జక్కా నాగభూషణం ఈ గ్రామంలో కమ్యూనిస్టు పార్టీని అభివృద్ధి చెందించడంలో కీలక పాత్ర పోషించారని ఆయన కొనియాడారు. ఆయన లేకుండా మొదటిసారి మండల మహాసభలు జరగటం అదీను ఆయన స్వగ్రామంలో జరగటం బాధాకరమైన విషయం అన్నారు. జక్కా నాగభూషణం నిస్వార్థమైన జీవితాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, ఏనుగు వెంకటేశ్వరవు, బెజవాడ రవిబాబు, జిల్లా సమితి ఏనుగు గాంధీ తూము రోషన్ కుమార్ ఏఐవైఎఫ్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నాన్నబాల రామకృష్ణ, ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ బోనకల్ మండల కార్యదర్శి యంగల ఆనందరావు సహాయ కార్యదదర్శి జక్కుల రామారావు,ముష్టికుంట్ల గ్రామ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యా సంస్థల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 11 (నిజం చెపుతాం)జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీ లలో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనతో పాటు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం దిలావర్‌పూర్ మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల వద్యాలయాన్ని (కేజీబీవీ) కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారుఈ సందర్భంగా పాఠశాల మైదానం, తరగతి గదులు, వంటగది, నిల్వ గది (స్టోర్‌రూమ్), కుళాయిలు తదితర సదుపాయాలను పరిశీలించారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థుల సంఖ్య, విద్యా ప్రమాణాలు, నిర్వహణ అంశాలపై అధికారులను అడిగి వివరాలు ెలుసుకున్నారు. రేపటి(12.06.2025) నుంచి పాఠశాలలు పునః ప్రారంభం కానుండటంతో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. పిచ్చి మొక్కలు తొలగించడంతో పాటు పాఠశాలల పరిశుభ్రత పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ పరిశీలనలో జిల్లా విద్యాశాఖ అధికారి పి. రామారావు, కేజీబీవీ ల పర్యవేక్షకురాలు సలోమి కరుణ, అధికారులు లింబాద్రి, ప్రవీణ్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి

**- ఎమ్ ఇ వో సుభాష్**



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 11 (నిజం చెపుతాం భైంసా :పాఠ శాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్ ఇ వో సుభాష్ అన్నారు. బుధవారం భైంసా కస్తూర్బా పాఠశాల బాలిక లో, పారిశుధ్య (స్కావెంజర్) కార్మికులకు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యల గురించి స్కావెంజర్ పారిశుధ్య కార్మికులు 80 మందికి శిక్షణలో పాల్గొన్నారు.పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సుభాష్ అన్నారు. ఎమ్ ఇ వో సుభాష్ మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరో ధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పారిశుద్ధ కార్మికులకు సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదులు, టాయి లెట్లు, ఆటస్థలాలు, అసెంబ్లీ ప్రాంతాలు, సిబ్బంది గదులు, నీటి ట్యాంకులు ఎలా శుభ్రపరుచుకోవాలనే అంశంపై ప్రతీ పాఠశాల పారిశుధ్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.మండల కేంద్ర పారిశుధ్య పనులపై అవగాహన కల్పించారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత చేతులు కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. మండల విద్యాశాఖ అధికారి సుభాష్,సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్,పారిశుధ్య కార్మికులు శ్రావణ్,మారుతీ,అనిల్,భూమేష్, లక్ష్మణ్,పండరి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని సరిహద్దులో గల 20 మావోయిస్టు ప్రభావిత గ్రామాలకు పోలీసుల ఆధ్వర్యంలో మినీ రైస్ మిల్లుల అందజేత

**- మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలను అభివృద్ధి పథంలో నడిపించడంలో జిల్లా పోలీసుల ముందంజ**

**- జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు కనీస సౌకర్యాలను అందించటమే మా లక్ష్యం :**

**- జిల్లాఎస్పీ రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి: జూన్ 11 (నిజం చెపుతాం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి కనీస సౌకర్యాలను అందజేయటమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ అన్నారు చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామాలైన 20 గ్రామాలకు మినీ రైస్ మిల్లులను అందజేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ పాల్గొన్నారు.రాళ్లపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ ,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ లు కూడా పాల్గొన్నారు.సుమారుగా 50 లక్షల రూపాయల వ్యయంతో 20 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మినీ రైస్ మిల్లులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.మినీ రైస్ మిల్లు కొరకు ఏర్పాటు చేసిన షెడ్డుతో కలిపి ఒక్కో యూనిట్ విలువ 2,50,000/-రూపాయల ఖర్చుతో 20 గ్రామాలలో 20 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు.రాళ్లపురం గ్రామంలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలతో పాటు మౌళిక సదుపాయాలను కూడా అందించటమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు.తమ తమ గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని,అట్టి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు.ఏజెన్సీ గ్రామాలలోని యువత అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు.రాళ్లపురం గ్రామం నుండి జాతీయ స్థాయిలో సెయిలింగ్ క్రీడలో పాల్గొన్న ఆడమయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.అనంతరం అడమయ్యను ఎస్పీ గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని,అలాంటి అసాంఘిక శక్తులకు ఎవరూ సహకరించకూడదని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీసు శాఖ ఆదివాసి ప్రజలకు అందిస్తున్న అభివృద్ధిని,లొంగిపోయిన మావోయిస్టులకు కల్పిస్తున్న పునరావాస సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని మావోయిస్టు



పార్టీలో పనిచేసే సభ్యులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు.రాళ్లపురం గ్రామం నుండి నిషేధిత మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న పొడియం లక్ష్మి కుటుంబాన్ని సందర్శించి,ఆమె కుటుంబ సభ్యులకు దుస్తులను అందజేశారు.ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ రైస్ మిల్లును ప్రారంభించి,అట్టి మిషన్ పని చేసే విధానాన్ని ఎస్పీ పరిశీలించారు.ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చర్ల మండల పరిధిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జన్నారం ఎస్సై గొల్లపెల్లి అనూష కు రాజ్యాంగ పుస్తకం అందజేత




జన్నారం , జూన్ 11 , (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన యువ నాయకులు బంజారా సంఘం మంచిర్యాల జిల్లా నాయకులు బాదావత్ శ్రీనివాస్ నాయక్ బుధవారం రోజున జన్నారం మండల సబ్ ఇన్స్పెక్టర్ అనుష ను మర్యాదపూర్వకంగా కలిసి భారత రాజ్యాంగ పుస్తకాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎస్సై అనుష శ్రీనివాస్ నాయక్ ను అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని,రాజ్యాంగ పుస్తకం తెలుగులో అందించడం యువతకు కూడా ఎంతో మేలు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మగిడి తిరుపతి రాజు నాయక్ పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఎలాంటి ఆంక్షలు లేకుండా రాజీవ్ యువ వికాస పథకం వర్తింపచేయాలి

**- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సందవేణి పవన్ యాదవ్**

జన్నారం , జూన్ 11 , (నిజం చెపుతాం న్యూస్): స్వయం ఉపాధి వెంచర్‌లకు ఆర్థిక సహాయం అందించేందుకు యువతకు సాధికారత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ యువ వికాసం పథకం అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపజేయాలని, ఆయా బ్యాంకులలో తీసుకున్న పూర్వపు లోన్లు, అభ్యర్థుల సిబిల్ స్కోర్ వంకతో ఈ పథకాన్ని నీరు కార్చోద్దని, నిరుద్యోగుల ఆర్థిక స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించడానికి ₹3 లక్షల రూపాయలు వెంటనే కాలయాపన చేయకుండా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందవేణి పవన్ యాదవ్ డిమాండ్ చేశారు.

# అటవీ ప్రాంత ఆదివాసీల అభివృద్ధి యే.. జిల్లాపోలీసుల లక్ష్యం..







**- జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్..**

**- 20 మావోయిస్టు ప్రభావిత గ్రామాలకు మినీ రైస్ మిల్లర్లు అందజేత...**

చర్ల జూన్ 11 (నిజం చెపుతాం)జిల్లాలోని అటవీ ప్రాంత సరిహద్దులో గల 20 మావోయిస్టు ప్రభావిత గ్రామాలకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో మినీ రైస్ మిల్లులు. కనీస సౌకర్యాలు అందజేయడమే జిల్లా పోలీసుల లక్ష్యమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ అన్నారు ఈ సందర్భంగా బుధవారం మావోయిస్టు ప్రభావిత సరిహద్దు 20 గ్రామాలకు మెనీ రైస్ మిల్లులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వారికి కనీస సౌకర్యాలను అందజేయటమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. సరిహద్దు గ్రామాలైన 20 గ్రామాలకు మినీ రైస్ మిల్లులను అందజేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు రాళ్లపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ అటవీ ప్రాంత ఆదివాసీల కు కనీస సౌకర్యాలు కల్పించడంలో జిల్లా పోలీసు యంత్రాంగం అన్నివేళలా పనిచేస్తుందని అన్నారు. సుమారుగా 50 లక్షల రూపాయల వ్యయంతో 20 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మినీ రైస్ మిల్లులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు.మినీ రైస్ మిల్లు కొరకు ఏర్పాటు చేసిన షెడ్డుతో కలిపి ఒక్కో యూనిట్ విలువ 2,50,000 వేల ఖర్చుతో 20 గ్రామాలలో 20 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేశారు. నిషేధిత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలతో పాటు మౌళిక సదుపాయాలను కూడా అందించటమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు.తమ తమ గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని,అట్టి సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు.ఏజెన్సీ గ్రామాలలోని యువత అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు.రాళ్లపురం గ్రామం నుండి జాతీయ స్థాయిలో సెయిలింగ్ క్రీడలో పాల్గొన్న ఆడమయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.అనంతరం అడమయ్యను ఎస్పీ గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించారు.నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని,అలాంటి అసాంఘిక శక్తులకు ఎవరూ సహకరించకూడదని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీసు శాఖ ఆదివాసి ప్రజలకు అందిస్తున్న అభివృద్ధిని,లొంగిపోయిన మావోయిస్టులకు కల్పిస్తున్న పునరావాస సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని మావోయిస్టు పార్టీలో పనిచేసే సభ్యులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు.రాళ్లపురం గ్రామం నుండి నిషేధిత మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న పొడియం లక్ష్మి కుటుంబాన్ని సందర్శించి,ఆమె కుటుంబ సభ్యులకు దుస్తులను అందజేశారు.ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ రైస్ మిల్లును ప్రారంభించి,అట్టి మిషన్ పని చేసే విధానాన్ని ఎస్పీ పరిశీలించారు.ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం చర్ల మండల పరిధిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ నరేందర్ భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్.చర్ల సీఐ రాజు వర్మ,ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,ఎస్సైలు నర్సిరెడ్డి,కేశవ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పాఠశాలల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి ఎమ్ ఇ వో సుభాష్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 11 (నిజం చెపుతాం)భైంసా :పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని ఎమ్ ఇ వో సుభాష్ అన్నారు. బుధవారం భైంసా కస్తూర్బా పాఠశాల బాలికలో, పారిశుధ్య (స్కావెంజర్) కార్మికులకు ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యల గురించి స్కావెంజర్ పారిశుధ్య కార్మికులు 80 మందికి శిక్షణలో పాల్గొన్నారు.పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సుభాష్ అన్నారు. ఎమ్ ఇ వో సుభాష్ మాట్లాడుతూ... సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరో ధించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని పారిశుద్ధ కార్మికులకు సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. తరగతి గదులు, టాయి లెట్లు, ఆటస్థలాలు, అసెంబ్లీ ప్రాంతాలు, సిబ్బంది గదులు, నీటి ట్యాంకులు ఎలా శుభ్రపరుచుకోవాలనే అంశంపై ప్రతీ పాఠశాల పారిశుధ్య సిబ్బందికి శిక్షణ ఇచ్చారు.మండల కేంద్ర పారిశుద్ధ్య పనులపై అవగాహన కల్పించారు. పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత చేతులు కడుక్కోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని ఆమె సూచించారు. మండల విద్యాశాఖ అధికారి సుభాష్,సంబంధిత అధికారులు, ఉపాధ్యాయులు శ్రీనివాస్,పారిశుధ్య కార్మికులు శ్రావణ్,మారుతీ,అనిల్,భూమేష్, లక్ష్మణ్,పండరి,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్దలతో వట సావిత్రి పూజలు



తలమడుగు జూన్ 11( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండల కేంద్రం లోని మహిళలు వట సావిత్రి పౌర్ణిమ ను పురస్కరించుకొని మర్రి చెట్టు దగ్గర వట సావిత్రి పూజలను నిర్వహించారు ఉదయమే గ్రామం లో గల మహిళలు పెద్ద ఎత్తున బస్టాండ్ ప్రాంతం లో గల మర్రి చెట్టు దగ్గరికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి సిందూరంతో వటవృక్షాన్ని అలంకరించి నూలుదారం పోగుల్ని చెట్టుమొదలు చుట్టూకట్టి చెట్టుచుట్టూ ప్రదక్షిణలు చేశారు జేష్ఠ పౌర్ణిమ వట సావిత్రి పూజలు చెయ్యడం వల్ల ఇంట్లోని కుటుంబ సభ్యులు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉంటారని దీనిని మనస్ఫూర్తిగా నమ్ముతున్నట్లు మహిళలు తెలిపారు పూర్వం సతీ సావిత్రి అల్పాయుష్కుడైన తన భర్త సత్యవంతున్ని మృత్యువు నుంచి కాపాడుకోవడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుంది ఆ సమయంలో నారద మహర్షి ఉపదేశానుసారం ఈ వట సావిత్రి వ్రతం ఆచరించి తన భర్తను మృత్యువు నుంచి రక్షించుకుంటుంది ఆ వ్రతమే వటసావిత్రి వ్రతమని ఈ వ్రతం ఆచరించడం వలన భర్త ఆయుష్షు పెరగడమే కాక వైవాహిక జీవితంలో సంతోషం ఉంటుంది ముఖ్యం గా పెళ్ళైన యువతులంతా వటసావిత్రీ వ్రతం చేసుకోవడం శుభప్రదం అని ఆలయ పంతులు నేరెళ్ల కళ్యాణ్ అన్నారు మహిళలకు ఇబ్బంది కలగకుండా శ్రీ వెంకటేశ్వర ఆలయ కమిటీ సభ్యులు ఈ పూజకు కావాల్సిన తగిన ఏర్పాట్ల చేశారు

## అమ్మ మాట - అంగన్వాడీ బాట



### -తెరచుకున్న అంగన్వాడీ కేంద్రాలు

తలమడుగు జూన్ 11( నిజం చెపుతాం ప్రతినిధి ): తలమడుగు మండలము ఖోడదు గ్రామం లో గల అంగన్వాడీ కేంద్రం ఐసీడీఎస్ సీడీపీఓ సురేఖ సూపర్వైజర్ విజయ అధ్వర్యంలో అంగన్వాడీ ఉపాధ్యాయులు బుధవారం అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమం ను నీర్వహించారు ముందుగా ఇంటింటా అంగన్వాడీ సేవల గురించి ప్రచారం చేశారు ఈ సందర్భంగా ఐసీడీఎస్ సీడీపీఓ సురేఖ మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలనుండి ఆరు సంవత్సరాల లోపు పిల్లల్లో ఎక్కువగా సమగ్రాభివృద్ధి ఉంటుందని కావున ప్రాథమిక పాఠశాలకు ముందు పూర్వ ప్రాథమిక విద్యను చిన్నారులకు అంగన్వాడీ కేంద్రము లో అందించడం జరుగుతుంది అని అదే విధంగాఅంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడిన విద్యా అందించడంతో పిల్లల్లో శారీరక అభివృద్ధితో పాటు మానసిక అభివృద్ధి పెరుగుతుందన్నారు అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే కార్యక్రమాల ద్వారా ప్రత్యక్ష అనుభవాల ద్వారా చిన్నారులు నేర్చుకుంటారన్నారనీ చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల్లో పౌష్టిక ఆహారం యూనిఫామ్స్ ఫ్రీస్కూల్ బుక్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు చిన్నారులకి లంచ్ లో ప్రత్యేకంగా ఎగ్ బిర్యానీ అందించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ నర్సమ్మ విజయ అంగన్వాడీ టీచర్ లక్ష్మి సంగీత వైద్య సిబ్బంది తల్లులు కిషోర బాలికలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# భూభారతి చట్టం అమలుతో భూ సమస్యల పరిష్కారం

### - ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలిజిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 11 (నిజం చెపుతాం)భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సుల ద్వారా ప్రజల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం దిలావర్‌పూర్ మండలంలోని సాంగ్వి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి భూ సమస్యలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. అవసరమైతే అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి సమస్యలు పరిష్కరించాలని ఆదేశించారు.పునరావాస గ్రామమైన సాంగ్విని రెవెన్యూ మ్యాప్ అందుబాటులో లేకపోవడంతో గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, త్వరితగతిన మ్యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. భూభారతి సదస్సులను పూర్తిస్థాయిలో వినియోగించుకొని తమ భూ సమస్యలపై దరఖాస్తులు సమర్పించుకోవాలని ప్రజలకు కలెక్టర్ సూచించారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. విద్యార్థుల సంఖ్య, తరగతి గదులు, యూనిఫామ్, పాఠ్యపుస్తకాల పంపిణీ తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తున్నందున విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి పాఠశాలలో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా చర్యలు చేపట్టాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ఆ తరువాత అంగన్వాడీ కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. చిన్నారులు పూలమొక్కలతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. ప్రతి అంగన్వాడీలో ఆకర్షణీయమైన పెయింటింగ్స్, బొమ్మలు, సరైన విద్యా వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బ్లాక్ బోర్డుపై చిన్నారులతో ఆంగ్ల అక్షరాలు చదివించారు. పిల్లల నైపుణ్యాలను ప్రశంసించారు. మెనూ ప్రకారం నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలన్నారు. కలెక్టర్ స్వయంగా చిన్నారులకు ఎగ్ బిర్యానీ వడ్డించారు. తల్లిదండ్రులతో మాట్లాడుతూ అంగన్వాడీల్లో పిల్లల ఆరోగ్యం, అభివృద్ధి కోసం నాణ్యమైన ఆహారం అందుతున్నదని, తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించాలని సూచించారు.అనంతరం బడిబాట కార్యక్రమంలో కలెక్టర్ విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో కలిసి ర్యాలీని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకళ్యాణి, డీఈఓ పి. రామారావు, తహసిల్దార్ ఎజాజ్, ఎంపీడీఓ అరుణ, రెవెన్యూ, విద్యాశాఖల అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# సంఘాల సంస్థగత నిర్మాణల మీద దృష్టి సారించాలి...

### - సంఘాల సంస్థగత నిర్మాణాల పై గ్రామ సంఘాల ప్రతినిధులతో సమావేశం
### - నూతన పదాధికారులకు గ్రామ స్థాయిలో సంఘాల మీద అవగాహనా మరియు శిక్షణ

తలమడుగు జూన్ 11( నిజం చెపుతాం ప్రతినిధి ): మహిళలు డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదగొచ్చని డీఆర్డీఏ సెర్ప్ డీపీఎం బిట్ల గంగన్న అన్నారు బుధవారం స్థానిక వసుందర మండల సమాఖ్య భవనం లో ఏర్పాటు చేసిన సంఘాల సంస్థగత నిర్మాణాల పై గ్రామ సంఘాల ప్రతినిధులతో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు వారు మాట్లాడుతూ మహిళలు డ్వాక్రా సంఘాల ద్వారా ఆర్థికంగా ఎదగొచ్చని డ్వాక్రా సంఘాలు అభివృద్ధి చెందేందుకు మహిళలకు పలు సూచనలు చేశారు డ్వాక్రా సంఘాల ద్వారా బ్యాంకులో రుణాలు పొందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఉపాధిని ఎంచుకోవాలన్నారు పొందిన రుణాలను సకాలంలో చెల్లిస్తే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు గడువులో రుణాలు చెల్లించిన మహిళలు రుణాలు పొంది మళ్లీ వ్యాపారాలు చేసుకోవచ్చని తెలిపారు ఈ సందర్భంగా నూతన పదాధికారులకు గ్రామ స్థాయిలో సంఘాల మీద అవగాహనా మరియు శిక్షణ ను అందించడానికి వచ్చిన సెర్ప్ సీఆర్పీలు కవిత మాట్లాడుతూ సంఘాల ముఖ్యోద్దేశం మహిళల జీవన పరిస్థితులను మెరుగుపరచడం అవసరం ఉన్న సభ్యులకు వారికీ ఇష్టమైన సంబంధిత రంగాల్లో శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించి రుణ సౌకర్యం ఏర్పర్చ డం ద్వారా వారికి జీవనోపాధి కల్పించడమే కాకుండా వారిలో మానసిక స్థైర్యాన్ని నింపడమే ముఖ్య ఉదేశ్యం అని తెలిపారు గ్రూపులుగా ఏర్పర్చి సమూహంగా కార్యకలాపాలు నిర్వహించడం ద్వారా సంఘంలో వారి ప్రతిష్ట పెరగడమే కాకుండాగ్రామీణ మహిళల్లో పొదుపు పెరుగుతుందీ అని మహిళల వ్యక్తిగత ఆదాయం పెరగడమే కాకుండా కుటుంబాల కనీస అవసరాలు తీరి సంఘంలో వారి స్థానం సుస్థిరమవుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో డీపీఎం హేమలత ఏపీఎం శేఖర్ అధ్యక్షురాలు ప్రమీల సీసీ రమేష్ ఆశమ్మ బాపూరావ్ స్వామి ఆనంద్ రెడ్డి వివో లీడర్లు తదితరులు పాల్గొన్నారు



# మహిళలకు ఉచిత న్యాయ సేవలు...

### - వి.రజని జిల్లా న్యాయ సేవఅధికార సంస్థ కార్యదర్శి,సీనియర్ సివిల్ జడ్జి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 11 (నిజం చెపుతాం)మహిళలకు ఉచిత న్యాయ సేవలు ఉన్నాయి అని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ జిల్లా కార్యదర్శి, సీనియర్ న్యాయమూర్తి వి రజని అన్నారు బుధవారం వనపర్తి జిల్లాలోని శ్రీరంగాపురం మండల కేంద్రంలో మహిళా మండల సమైక్య సభ్యులకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో చట్టాలపై అవగాహన సదస్సు జరిగింది ఈ సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యి మాట్లాడారు. గృహహింస నిరోధక చట్టం-2005 ప్రకారం మహిళలను గృహహింస కు గురి చేస్తే శిక్షలు అమలు అవుతాయని తెలియజేశారు. అదేవిధంగా గృహింసకు గురి అయిన మహిళలకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు అందిస్తామని తెలియజేశారు. సీనియర్ సిటిజన్ యాక్ట్ గురించి వివరిస్తూ తల్లిదండ్రులను నిరాశ్రయులను చేస్తే సంతానం కు ఇచ్చిన ఆస్తిని మళ్లీ తల్లిదండ్రులకు అప్పగించే వెసులుబాటు ఉంటుందని తెలియజేశారు. నిరాశ్రయులుగా మారిన వృద్ధులకు సలహాలను సూచనలను ఇచ్చారు. చట్టాలను వివరించడంలో భాగంగా బాల్యవివాహాల చట్టం బాల కార్మికుల చట్టం గురించి తెలియజేశారు. ఉచిత న్యాయ సలహాల కొరకు 15100 టోల్ ఫ్రీ నెంబర్ ను సంప్రదించవచ్చు అని తెలియజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ జి ఉత్తరయ్య అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ శ్రీదేవి , అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ శ్రీనివాసులు మండల అధ్యక్షురాలు మల్లీశ్వరి పారా లీగల్ వాలంటీర్ కల్పన పాల్గొన్నారు.






# ఉపాధ్యాయులు అంకిత భావంతో విద్యా బోధన చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 11 (నిజం చెపుతాం)గురువారం నుండి పాల్గొన్నారు పాఠశాలలు పునఃప్రారంభం అవుతున్న నేపథ్యంలో బుధవారం మధ్యాహ్నం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో మండల విద్యా అధికారులు , మ్యాథమటిక్స్ ఉపాధ్యాయులు, క్లస్టర్ హెడ్మాస్టర్లతో కలెక్టర్ సమావేశం ఏర్పాటు చేసి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ విద్యార్థి అయిన మ్యాథమాటిక్ బాగా నేర్చుకుంటే మిగిలిన సబ్జెక్టుల్లో బాగా రాణించి విజయం సాధిస్తాడని, మ్యాథమెటిక్ సబ్జెక్టు ప్రాధాన్యతను వివరించారు.వనపర్తి జిల్లాలో గత సంవత్సరం 10 వ తరగతి ఉత్తీర్ణతలు రెండు శాతం మెరుగు పరుచుకొని 89 శాతం శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందని కానీ రాష్ట్రవ్యాప్తంగా చూస్తే రెండు స్థానాలు పడిపోయి చివరి నుంచి నాలుగో స్థానంలో వనపర్తి జిల్లా నిలబడిందని తెలిపారు. అంటే ఇతర జిల్లాలు మనకంటే ఎక్కువ కష్టపడి ముందుకు పోతున్నాయి అనే విషయం స్పష్టమవుతుందన్నారు.జిల్లాలో అత్యధికంగా మ్యాథమాటిక్ సబ్జెక్టులోనే ఫెయిల్ అయ్యారని గుర్తుచేసారు. అందుకే ఈసారి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు.ఈ ప్రణాళిక ప్రకారం జూన్ 16న పదవ తరగతిలో ప్రవేశించి విద్యార్థులకు మ్యాథమెటిక్స్ లో ఒక పరీక్ష నిర్వహించడం జరుగుతుందని దాని ఆధారంగా మ్యాథమెటిక్స్ లో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి జూన్ 23వ తేదీ నుంచి ఆగస్టు 25 వరకు 45 రోజులు ప్రతిరోజు సాయంత్రం ఒక గంట ప్రత్యేక తరగతులు నిర్వహించాల్సిందిగా ఆదేశించారు. తిరిగి ఆగస్టు నెలలో మరోసారి మ్యాథమెటిక్స్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని దాని ఆధారంగా విద్యార్థుల పురోగతి తెలుస్తుందన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో విద్యకు చిరునామాగా వనపర్తి జిల్లా ఉండిందని, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలలు ఉన్నాయని కానీ ప్రస్తుతం విద్యాపరంగా వనపర్తి వెనుకబడిపోతుందని ఇందుకు ప్రధాన కారణం ఉపాధ్యాయులు అంకితభావంతో బోధించకపోవడమేనని అవేదన వ్యక్తం చేశారు.ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతిలో ముఖ్యంగా మ్యాథమెటిక్స్ లో ఐదు నుంచి 10 విద్యార్థుల కంటే ఎక్కువ మంది ఫెయిల్ కావడానికి వీలులేదని ఆదేశించారు. మంచి ఫలితాలు సాధించిన ఉపాధ్యాయులను సన్మానం చేస్తామని, మ్యాథమెటిక్స్ లో ఎక్కువమంది ఫెయిల్ అయిన ఉపాధ్యాయుల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.అనంతరం ప్రపంచ బాల కార్మికుల వ్యతిరేక దినోత్సవం గోడ పత్రికను విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ గని, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ స్కూల్ ఎగ్జామ్స్ గణేష్, ఎంఈఓ లు మ్యాథమెటిక్స్ ఫోరం టీచర్లు, క్లస్టర్ హెడ్మాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.





# ఎమ్మెల్యే సారథ్యంలో మహబూబ్ నగర్ అభివృద్ధి



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 11 (నిజం చెపుతాం) మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో మహబూబ్ నగర్ ను అన్ని రంగాల్లో అద్భుతంగా అభివృద్ధి చేస్తున్నామని టిపిసిసి అధికార ప్రతినిధి జహీర్ అక్తర్ అన్నారు. శివశక్తి నగర్ లో 10 లక్షల రూపాయలతో, పాత పాలమూరు జిల్లా జైలు దగ్గర 10 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించనున్న అంతర్గత డ్రైనేజీ పనులను పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో డ్రైనేజీ మరియు రోడ్లు అస్తవ్యస్తంగా ఉండేవని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని వర్గాల సంక్షేమం, అభివృద్ధికి బాటలు వేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో 23 వ వార్డు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫహీం,ఎల్లంగారి భరత్, ముక్రం షా, పాతూర్ కుమార్, కుర్వ నరేష్, రవి, షకీల్,ముజీబ్, హాది, అనిత, ఆసిఫ్, పుట్టి ఆంజనేయులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసిన ఘనత కాంగ్రెస్ దే

## - వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 11 (నిజం చెపుతాం)బుధవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమానికి వనపర్తి శాసన సభ్యులు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి హాజరయ్యారు.వనపర్తి నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లకు గాను మొదటి దశలో 770 ఇళ్ళు మంజూరు చేయగా రెండవ దశలో 2730 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి బుధవారం మంజూరు పత్రాల పంపిణీ చేశారు. మొదటి, రెండవ దశలో మంజూరు చేసిన ఇళ్లను కలుపుకొని ఘనపూర్ మండలానికి 402, గోపాల్పేట 419, పెబ్బేరు 355, పెబ్బేరు మున్సిపాలిటీకి 143, పెద్దమందడి 376, రేవల్లి 205, ఎదుల 162, శ్రీరంగాపూర్ 266, వనపర్తి మండలానికి 453, వనపర్తి మున్సిపాలిటీకి 575, ముసాపేట 14, అడ్డకుల 60 వెరసి 3430 ఇళ్లను జిల్లా కలెక్టర్ ద్వారా ఆమోదం పొంది మంజూరు పత్రాలు జారీ చేయడం జరిగింది. మరో 70 లబ్ధిదారులను గుర్తించాల్సి ఉంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శాసన సభ్యులు మాట్లాడుతూఇందిరమ్మ ఇళ్లు లేని గ్రామం, పట్టణం లేదని చెప్పారు. ఒక్కొ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల చొప్పున 3500 ఇండ్లకు రూ.175 కోట్లు కేవలం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం వెచ్చిస్తున్నామని తెలిపారు. ఈ రోజు రూ.50 కోట్ల విలువగల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాలు స్వీకరించిన లబ్ధిదారులు 45 రోజులలో ఇండ్ల నిర్మాణం మొదలు పెట్టాలని సూచించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేస్తున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. గత పాలకులు మోసపూరితంగా తెచ్చిన ధరణి ని బంగాళాఖాతంలో పడేసి,







రైతుల భూ సమస్యలను శాశ్వత పరిష్కారం కోసం భూ భారతి చట్టం అమలు పరుస్తూ, గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. వనపర్తి నియోజకవర్గంలో ఇండ్లు లేని నిరుపేదలందరికీ పారదర్శకంగా ఎంపిక చేసిన జిల్లా కలెక్టర్, అధికారులను అభినందించారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం భారత దేశ చరిత్రలో లేని విధంగా 26 లక్షల మంది రైతులకు 21 వేల కోట్లతో రుణమాఫీ, సన్నబియ్యం కు 500 రూపాయలు బోనస్, ఆడ బిడ్డలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, 200 లోపు యూనిట్ల ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు. హైదరాబాదులో జూబ్లీహిల్స్ లో బంజారాహిల్స్ లో వనపర్తిలో ఉన్న శ్రీమంతులు తింటున్న సన్న బియ్యం మూడు కోట్ల పది లక్షల మందికి ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు.జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల సార్థకమవుతున్నందుకు హర్షం వ్యక్తం చేశారు. వనపర్తి నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్ల మంజురుకు గాను ఎమ్మెల్యే మేఘా రెడ్డి చొరవతో అదనంగా 600 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. వనపర్తి మున్సిపాలిటీ, మండలంలో 1028 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు తీసుకున్న లబ్ధిదారులు వనపర్తి జిల్లా కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నిర్మించిన మోడల్ ఇంటిని పరిశీలించాలని, 400–600 చదరపు అడుగుల విస్తీర్ణం లో ఇండ్ల నిర్మాణం చేసుకోవాలన్నారు.లబ్ధిదారులు మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చూసేందుకు బస్సు సౌకర్యం కల్పించాలని గృహ నిర్మాణం శాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు కేవలం రవాణా ఖర్చుతో ఉచితంగా ఇసుక పంపిణీ చేస్తుందన్నారు.నాలుగు దశలలో ఐదు లక్షల రూపాయలు లబ్దిదారుల ఖాతాలలో జామ చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శంకర్ ప్రసాద్, హౌసింగ్ డి. ఈ విటోభా, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ



వేములవాడ, జూన్ 11, (నిజం చెపుతాం)వేములవాడ పట్టణం సుభాష్ నగర్ కు చెందిన మైనార్టీ సీనియర్ నాయకులు ఎంఏ. హాజి బుధవారం రోజున ఉదయం వరమవదించారు.వారి కుటుంబ సభ్యులను బిజెపి నాయకుడు ప్రతాపరామకృష్ణ పరామర్శించారు.ఈ సందర్భంగా హాజి బాయ్ మరణం పట్ల దిగ్భ్రాంతిని వ్యక్తం చేసి వారి ఆత్మకు శాంతి చేకూరాలని మనస్ఫూర్తిగా భగవంతుణ్ణికోరుకున్నారు.అనంతరం తన సంతాపాన్ని ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట ఆయా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు ఉచిత వైద్య ఆరోగ్య పరీక్షలు..

## - జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (ఇంచార్జి) డా. రామచంద్ర రావు

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 11 (నిజం చెపుతాం)బుధవారం ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా విద్యా,వైద్యశాఖల ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు ఉచిత వైద్య పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు.ఈ వైద్య శిబిరంలో ఉపాధ్యాయులకు సి.బి.పి, ఆర్.బిస్.ఎస్, ఎల్.ఎఫ్.టి, లిపిడ్ ప్రొఫైల్, యూరిక్ యాసిడ్, క్యాల్షియం, అమాలెస్ వంటి 8 రకాల వైద్య పరీక్షలు టి.హబ్ ద్వారా ఉచితంగా నిర్వహించారు.దీనితో పాటు మధుమేహం, రక్తపోటు వంటి వ్యాధుల నుండి ఏ విధంగా రక్షించుకోవాలి అనే





విషయాల పై డాక్టర్ రామచంద్ర రావు అవగాహన కల్పించారు.జిల్లా విద్యా శాఖ అధికారి మహమ్మద్ అబ్దుల్ గని, మెడికల్ ఆఫీసర్లు, ఉపాధ్యాయులు తదితరలు పాల్గొన్నారు.

# కరాటే ఆత్మరక్షణకు దోహదం...

## - వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్

## -ఓకి న వా కరాటే స్కూల్ ఆధ్వర్యంలో బెల్ట్ ల గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం

వేములవాడ,జూన్ 11,(నిజం చెపుతాం)కరాటే ఆత్మ రక్షణకు ఎంతో దోహదపడుతుందని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ బి. వీరప్రసాద్ అన్నారు. బుధవారం వేములవాడ పట్టణ స్థానిక మహాదేవ్ ఫంక్షన్ హాల్ లో ఓకినవా సీనియర్ కరాటే మాస్టర్ అబ్దుల్ మన్నాన్ ఆధ్వర్యంలో సమ్మర్ క్యాంపులో శిక్షణ పొందిన విద్యార్థులకు కరాటే గ్రేడింగ్ టెస్ట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొని, పలు రకాల బెల్ట్స్ సాధించారు.ఈ కార్యక్రమానికి టౌన్ ఇన్స్పెక్టర్ బి. వీరప్రసాద్ అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలు శారీరకంగా మానసికంగా దృఢంగా వుంటారన్నారు. అమ్మాయిలు తమను తాము రక్షించుకోవడానికి కరాటే ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కరాటే కి ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రుల తో పాటు



కరాటే శిక్షణ ఇస్తున్న మాస్టర్ మన్నాన్ ను అభినందించారు. కాంగ్రెస్ నాయకుడు మైలారం రాము మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల పిల్లలకు ఉద్యోగాల్లో క్రీడ కోటాలో రెండు శాతం రిజర్వేషన్ లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో కరాటే కోచర్ లు లో లోపు రాజు, కనికరపు రాజశేఖర్, అనుగుల వర్షిత్, ప్రతాప రిషిక్ తేజ, గుడిసె సూర్య జయచంద్ర పాల్గొన్నారు.

# రాజన్న ఆలయ పార్కింగ్ వద్ద పేదలకు, భక్తులకు అన్నదాన కార్యక్రమం

## - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ,జూన్ 11,(నిజం చెబుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1510 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో బుధవారం రోజున రాజన్న ఆలయ పార్కింగ్ స్థలంలో పేదలకు, అన్నార్తులకు మరియు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా చింతలపల్లి కవిత రెడ్డి, హర్షిత రెడ్డి, సిద్ధార్థ రెడ్డి, జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు





మధు మహేష్ కోరారు. ఇట్టి అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ పాత సంతోష్, సగ్గు రాహుల్, అన్నం నర్సయ్య,చింతలపల్లి కవిత రెడ్డి, హర్షిత రెడ్డి, సిద్ధార్థ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రాజూరి సత్తయ్య, రవి, అభిలాష్ లత, అంజలి తదితరులు పాల్గొన్నారు

# ఆది శ్రీనివాస్ కి మంత్రి పదవి ఇవ్వాలి...

## - వేములవాడ మున్నూరు కాపు సంఘం మద్దత్తు

వేములవాడ,జూన్ 11,(నిజం చెపుతాం)వేములవాడ మున్నూరు కాపు సామజిక వర్గం నుండి వేములవాడ శాసనసభ్యులుగా ఎన్నికయిన ఆది శ్రీనివాస్ కు మంత్రి వర్గంలో చోటు ఇవ్వాలని వేములవాడ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కోయినేని బాలయ్య అన్నారు. ఈ సందర్భంగా సంఘ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మున్నూరు కాపు కులస్తులు అధికంగా ఉన్నారని తెలిపారు. వేములవాడ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే గా ఎన్నికయిన ఆది శ్రీనివాస్ కు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ అధిష్టానం ఆలోచన చేసి మంత్రి వర్గంలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిలుక రమేష్ మాట్లాడుతూ మున్నూరు కాపు కులస్థులను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు గుర్తించడం లేదని ధ్వజమేతారు. దేశానికి అన్నం పెట్టె కాపు కులస్తుల నుండి ఆది శ్రీనివాస్ ఎన్నికయినప్పటికి రాష్ట్ర





అధిష్టానం గుర్తింపు ఇచ్చి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం ప్రధాన కార్యదర్శి సోమినేని మహేష్, గౌరవ అధ్యక్షులు నామాల పోచెట్టి, బింగి శ్రీనివాస్, వారల దేవయ్య, ఉపాధ్యక్షులు నామాల రాజేశం, మర్రిపెల్లి మల్లేశం, ఉప్పుల దేవరాజు, కోశాధికారి రామతీర్థం వెంకటేష్, ఇప్పపుల వినోద్, నామాల శేఖర్, శ్రీధర్, మీడియా కన్వీనర్ తొగరి కరుణాకర్, చిలుక దేవరాజు, బింగి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# బూరుగుపల్లి విలాసాగర్ అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

## - ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల శంకరమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమాలు

వేములవాడ, జూన్ 11 (నిజం చెపుతాం)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం బూరుగుపల్లి విలాసాగర్ అనంతపల్లి లో ఐసిడిఎస్ సిడిపిఓ సౌందర్య మరియు సూపర్వైజర్ నిర్మల శంకరమ్మ ఆదేశాల మేరకు పదవ తేదీ నుండి 17 వరకు జరిగే బడిబాట కార్యక్రమం అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాం చేయడం జరిగింది బూరుగుపల్లి లో సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో అక్షరాభ్యాసం నిర్వహించినారు అంగన్వాడి టీచర్లు పుష్పలత రాజేశ్వరి స్కూల్ ఉపాధ్యాయుడు శ్రీకాంత్ మరియు విలాసాగర్ కార్యక్రమం లో గ్రామ కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్ ప్రభుత్వ స్కూల్ పీఈటి ప్రభాకర్ అంగన్వాడి టీచర్లు



వజ్రమ్మ శైలజ కవిత లక్ష్మీ రాజేశ్వరి ఆయమ్మలు మిగతా తల్లులు హాజరైనరు ప్రైవేటు వద్దు అంగన్వాడే ముద్దు అనే నినాదాలతో ర్యాలీ తీయడం జరిగింది అని తెలిపారు.

## క్షయ రహిత భారత్ ధ్యేయంగా లక్ష్యంగా నడుం బిగించాలి



గార్ల జూన్ 11 నిజం న్యూస్:- టిబి ముక్త్ భారత్ ( క్షయ రహిత భారత్ ) ధ్యేయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ప్రభుత్వ వైద్య నోడల్ అధికారి డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని ముల్కనూర్ లో టిబి ముక్త్ భారత్ అభియాన్ క్యాంపును నిర్వహించారు. రాజ్ కుమార్ జాదవ్ మాట్లాడుతూ, భారతదేశంలో టీబీని అంతం చేయాలని ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. 60 సంవత్సరాల పైబడిన వారు దగ్గు, దుమ్ము, ఎయిడ్స్,క్షయ, డయాబెటిస్, ఆల్కహాల్ తీసుకోవడం వంటి వారిని గుర్తించి పరీక్షలు చేయించుటకు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, శివకుమార్, జయరాం, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్ లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రి, సింగరేణి ఏరియా హాస్పిటల్ లలో భద్రత చర్యలపై తనిఖీ చేసిన ఎసిపి..





రామగుండం జూన్ 11,(నిజం న్యూస్) సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి.ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు తెలియచేయాలి: గోదావరిఖని ఏ సి పి ఎం.రమేష్రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు,గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోదావరిఖని ప్రభుత్వ హాస్పిటల్,సింగరేణి ఏరియా హాస్పిటల్ లో భద్రత చర్యలలో భాగంగా..సీసీ కెమెరాలు ఏర్పాటు,పనితీరు,భద్రత సిబ్బంది పనితీరు మరియు హాస్పిటల్ ల లోని వార్డ్స్, పరిసరాలను గోదావరిఖని ఏ సి పి ఎం.రమేష్ గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి తో కలిసి,సందర్శించి, పరిసరాలను పరిశీలించి భద్రతా చర్యలపై పలు సూచనలు సలహాలు ఇవ్వడం,భద్రత,ఇటీవల ఆసుపత్రి సిబ్బందిపై దాడి జరిగిన సంఘటనల గురించి రాష్ట్రంలోని వివిధ ప్రదేశాలలో ఆసుపత్రుల నుండి పిల్లల కిడ్నాప్ ల గురించి మొదలైన విషయాలపై చర్చించడం జరిగింది.ఈ సందర్భంగా ఏసీపి హాస్పిటల్ అధికారులతో సూపరడెంట్స్ తో మాట్లాడుతూ... ప్రభుత్వ,సింగరేణి ఆసుపత్రికి వివిధ ఆరోగ్య సమస్యలతో ఇతర కారణాలతో చాలామంది వస్తుంటారు.అదేవిదంగా కొంతమంది అనుమాన స్పదంగా హాస్పిటల్ ప్రాంతం లలో తిరుగుతుంటారు.గతంలో కొన్ని సందర్భాల్లో పిల్లలను అపహరించడం, చికిత్స జరుగుతున్న సమయంలో ఎవరైనా మరణించిన సందర్భాలలో బంధువులు కుటుంబ సభ్యులు దాడులకు పాల్పడే అవకాశం ఉంటుంది.ముందస్తు భద్రత,రక్షణ లో భాగంగా ఆస్పత్రి తప్పనిసరిగా సిసి ఎంట్రన్స్,ఎగ్జిట్ మెయిన్ రోడ్లపై,ఆస్పత్రి ఎంట్రెన్స్ వద్ద అదేవిదంగా ఎమర్జెన్సీ వార్డ్,చిల్డ్రన్ వార్డ్, మెటర్నిటీ వార్డ్, క్యాజువల్ వార్డ్ లలో, వార్డ్స్ ఎంట్రెన్స్,ఎగ్జిట్ ప్రాంతాలలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.ప్రస్తుతం ఉన్న సీసీ కెమెరాలు పనితీరును ఎప్పటికప్పుడు చూడాలి.పని చేయని వాటిని మెయింటైన్స్ చెక్ చేసి పనిచేసే విధంగా చూడాలని సూచించారు. హాస్పిటల్ లు అని ప్రాంతాలు పూర్తి స్థాయిలో కవర్ అయ్యే విధంగా నిఘా నీడలో ఉండే విధంగా హై రెజల్యూషన్ కలిగిన కొత్త సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని,వాటి పనితీరుపై పూర్తి స్థాయి పర్యవేక్షణ ఉండాలని సూచించారు.హాస్పటల్ సెక్యూరిటీ సిబ్బంది ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎవరైనా అనుమానస్పదంగా కనిపించిన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు హాస్పటల్ పరిసరాలలో జరిగిన వెంటనే స్థానిక పోలీసులకు, సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమం లో.. హాస్పిటల్ ల ఆర్ ఎం ఓ లు,సూపరిండెంట్స్, హాస్పిటల్ సిబ్బంది ఉన్నారు.

## ప్రథమ వార్షికోత్సవం జరుపుకున్న,"ఇది మన హక్కు"డిజిటల్ మీడియా పత్రిక




రామగుండం జూన్ 11, (నిజం న్యూస్) గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో..ఇది మన హక్కు సమాచార పత్రిక డిజిటల్ మీడియా ప్రధాన ముఖ్య అతిథులుగా సింగరేణి ఆర్ జీవన్ ఫారెస్ట్ మేనేజర్ బానోతు కరుణా నాయక్ ముఖ్య అతిథులుగా..బొంతల రాజేష్,మాదాసు రామ్మూర్తి,దయానంద్ గాంధీ,వడ్డేపల్లి శంకర్, పర్లపల్లి రవి,జెవి రాజు, చైతన్య స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్,పూర్ణ శ్రీనివాస్ జనహిత శశి ధరచార్యులు, ఘనంగా మన హక్కు మొదటి సంవత్సర వేడుకలు నిర్వహించడం జరిగిందని,మన హక్కు చైర్మన్ అండ్ ఫౌండర్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ ఎడిటర్ వడ్లకొండ వెన్నెల మహేందర్ గౌడ్ తెలిపారు.అధిక సంఖ్యలో..మన హక్కు వెలివేషన్ పాల్గొని విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమానంతరం ఘనంగా,నిర్వహించినట్లు వారు తెలిపారు.



## వార్డుల పునర్వ్యవస్థీకరణ జరుగుతున్న తీరును పరిశీలించిన, పురపాలక ప్రాంతీయ సంచాలకులు (వరంగల్) షాహిద్ మసూద్





రామగుండం జూన్ 11, మీ (నిజం న్యూస్) రామగుండం నగర పాలక సంస్థ అరవై డివిజన్లు గా విభజించిన నేపధ్యంలో.. వార్డుల పునర్వ్యవస్థీ కరణ జరుగుతున్న తీరును పురపాలక ప్రాంతీయ సంచాలకులు ( వరంగల్ )షాహీద్ మసూద్ పరిశీలించారు. రామగుండం నగర పాలక సంస్థ వార్డుల విభజన ప్రత్యేకాధికారిగా వ్యవహరిస్తున్న,ఆయన బుధవారం నగర పాలక సంస్థ కార్యాలయాన్ని సందర్శించి అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు),రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ (ఎఫ్ ఎ సి)అరుణ శ్రీ తో భేటీ అయ్యారు.వార్డుల విభజనకు సంబందించి ప్రజల నుండి వస్తున్న సలహాలు,సూచనలు, ఆక్షేపణల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి,పట్టణ ప్రణాళికా విభాగం,రెవెన్యూ విభాగం అధికారులతో సమావేశమై వార్డుల విభజన ప్రక్రియ పురోగతిని సమీక్షించారు.పట్టణ ప్రణాళికా విభాగం రూపొందించిన డివిజన్ మ్యాపులను పరిశీలించారు.ఆ తరువాత వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో చేపడుతున్న కార్యకలాపాలను సమీక్షించారు.మూడవ డివిజన్ లో వంద రోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు.ఈ సంధర్భంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్,పట్టణ ప్రణాళికాధికారి నవీన్, రెవెన్యూ ఆఫీసర్ ఆంజనేయులు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ లు శంకర్ రావు,ఖాజా సానిటరీ ఇన్స్పెక్టర్లు కుమార స్వామి, కిరణ్,తదితరులు పాల్గొన్నారు.కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా కాలువల్లో పూడిక తొలగింపు పనులతో పాటు త్రాగు నీటి స్వచ్చత గుర్తించడానికి బుధవారం వివిధ చోట్ల క్లోరిన్ పరీక్షలు నిర్వహి%శీ%చారు.ఎన్ టి పి సి న్యూ పోరట్ పల్లి నుండి ర్యాలీ గా బయలు దేరి, మేడిపల్లి సెంటర్ వరకు వార్డు అధికారులు,సానిటరీ జవాన్లు,స్వశక్తి మహిళలు తడి చెత్త,పొడి చెత్త వేరు చేసే ప్రక్రియతో పాటు, కుక్కల నుండి రక్షణ పొందడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశంపై కరపత్రాలతో ఇంటింటా అవగాహన కల్పించారు.అనంతరం మానవ హారంగా ఏర్పడి వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతం చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.అన%శీ%తరం గౌతమి నగర్ వారాంతపు సంతలో డిప్యూటీ కమిషనర్ నేతృత్వంలో వీధి వ్యాపారుల సంక్షేమం గురించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి మెప్మా సిబ్బంది వివరించారు.పి ఎం.స్వనిధి పథకం ద్వారా సబ్సిడీ రుణం పొంది వ్యాపారం మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు అధికారి రమేష్, కమ్యూనిటి ఆర్గనైజర్లు ఊర్మిళ,శ్వేత, ప్రియదర్శిని,సానిటరీ జవాన్ సంపత్,ఎన్విరాన్ మెంటల్ ఇంజనీర్ మధుకర్,ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఒక మార్పు అభివృద్ధికి మలుపు



జడ్చర్ల మే 11, (నిజం చెపుతాం) మున్సిపల్ కేంద్రంలో వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఒక మార్పు అభివృద్ధికి మలుపుజడ్చర్ల కేంద్రంలోని 14వ వార్డులో ప్లాస్టిక్ నిషేధింపు అవగాహన లో భాగంగా మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్లాస్టిక్ కవర్లు వాడకుండా బట్ట సంచులు వాడే విధంగా ప్రజలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్ కవర్లను మర్చిపోయి ఇంటి సామాగ్రి కొనుగోలు కొరకు బట్ట సంచులను వాడే విధంగా కృషి చేద్దాం 120 మైక్రోన్ల కంటే తక్కువ ప్లాస్టిక్ వాడినట్లయితే వారిపై చర్యలు తీసుకోబడును ప్రతి వ్యాపారస్తులను కూరగాయలు అమ్ముకునే కూరగాయలు అమ్ముకునే వ్యాపారస్తుల నుండి బంగారం అమ్ముకునే వ్యాపారస్తుల వరక అందరికీ సుమారు వంద రూపాయల నుండి 5000 రూపాయల వరకు దండగ వెయ్యనున్నామని జడ్చర్ల మున్సిపల్ కమిషనర్ లక్ష్మారెడ్డి మరియు జడ్చర్ల మున్సిపల్ చైర్మన్ కోనేటి పుష్పలత నరసింహులు తెలిపారు ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకుండా ప్లాస్టిక్ రహిత జడ్చర్ల పట్టణాన్ని అని కోరారు జడ్చర్లలో మొత్తం 25 టన్నుల చెత్త ఒక్క రోజుకు వస్తుంది తడి చెత్త పొడి చెత్త వేరు చేయడం తడి చెత్తను ఓం కంపోస్ట్ పొడి చెత్తను ఎంఆర్ఎఫ్

## భూభారతి సదస్సును ఉపయోగించుకోండి

**- గోపాలాపురం లో భూ భారతి సదస్సు పై ముందస్తూ అవగాహన సదస్సు**
**- న్యాయవాది వాసం ఆనంద్ కుమార్**



కొత్తగూడ మండల రిపోర్టర్ జూన్ 11(నిజం న్యూస్)కొత్తగూడ మండలం గోపాలాపురం గ్రామం లో పూనేం సందీప్ అధ్యక్షతన జరిగిన సమావేశం లో భూ సమస్యలు భూభారతి చట్టం అమలు తీరు అనే అంశంపై వాసం ఆనంద్ కుమార్ న్యాయవాది హాజరై మాట్లాడుతూ గోపాలాపురం గ్రామానికి ఈ నెల 13 తారికు రెవెన్యూ అధికారులు భూ భారతి సదస్సు కోసం వస్తున్నారని ఈ గ్రామంలో అనేక భూ సమస్యలు కుప్పలు తెప్పలుగా పడి ఉన్నాయని, ఈ భూములు సాగు చేసుకుంటున్నారే తప్ప భూమి రికార్డులలో తమ పేర్లు నమోదు కాకపోవడం, పట్టా భూములు కాస్త అటవీ భూములుగా నమోదు కావడం తో ఆనాదిగా ప్రభుత్వం నుంచి వచ్చే రైతు భరోసా, రైతు బీమా, కిసాన్ యోజన ఇలాంటి లబ్ది ఈ రైతులకు చేరటం లేదన్నారు. ధరణి స్థానంలో భూభారతి 2025 చట్టాన్ని తీసుకువచ్చకా భూ సమస్యలన్నింటికీ పరిష్కారం వైపుగా రెవెన్యూ యంత్రాంగం ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయిలో గ్రామాలు,గూడాలలోకి వస్తున్నారు కనుక ఈ సదస్సులలో పాల్గొని ధరఖాస్తులు రెవెన్యూ అధికారులకు ఇచ్చి భూ రికార్డులు సరి చేసుకోవాలన్నారు. గత ప్రభుత్వం పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజన రైతులకు అటవీ హక్కు పత్రాలు ఇవ్వటం జరిగింది ఈ వివరాలు అన్ని భూభారతి పోర్టల్ లో నమోదు చేసి హక్కు పత్రాలు కలిగిన గిరిజన రైతులందరికీ రైతు భరోసా ప్రభుత్వాలబ్ది చేకూరేలా రెవెన్యూ యంత్రాంగం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ దొర పూనేం రామస్వామి, పటేల్ తుర్స భద్రయ్య,గ్రామస్థులు చింత పాపయ్య, పూనేం లక్ష్మి నర్సు, తుర్స సుధాకర్, కోటే%శీ% సాంబయ్య,సురేష్, ప్రసాద్, సమ్మక్క, సౌజన్య తదితరులు

## జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై పెట్టిన కేసు ఎత్తివేయాలి..

**- భూపాలపల్లిలో జర్నలిస్టుల నిరసన..**



జయశంకర్ భూపాలపల్లి (నిజం చెపుతాం) జూన్ 11: జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా పెట్టిన కేసును వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం స్థానిక కాకతీయ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా కాకతీయ ప్రెస్ క్లబ్ నుండి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు సామంతుల శ్యామ్, తడుక సుధాకర్ లు మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా రాజోలు మండలం పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేస్తున్న ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా గ్రామ రైతులు నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘటనతో ఏటువంటి సంబంధంలేని జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై అక్రమంగా కేసులు పెట్టారన్నారు. ఇథనాల్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా రైతులు చేసిన పోరాటాన్ని జనంసాక్షి పత్రికలో కథనాలు ప్రచురిస్తే ఫ్యాక్టరీ యాజమాన్యం తప్పుడు ఫిర్యాదు ఇచ్చి, అక్రమంగా ఎడిటర్ పై కేసులు పెట్టారన్నారు. ప్రశ్నించే గొంతును నొక్కటం ఏమిటని మీడియా సభ్యులు మండిపడ్డారు. తక్షణమే జనంసాక్షి ఎడిటర్ రహమాన్ పై పెట్టిన కేసును ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పోతరాజు రవిభాస్కర్, చెరుకు సుధాకర్, సర్వేశ్వర్, తిక్క ప్రవీణ్, క్యాతం మహేందర్, విజయ్, మారపెల్లి చంద్రమౌళి, వెంకన్న, అంబాల సంపత్, రాజు, వెంకన్న, మోహన్, సమ్మయ్య, రమేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలి...

**- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు**

జడ్చర్ల మే11, (నిజం చెపుతాంజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కోడుగల్ ప్రధానోపాధ్యాయులు మారేపల్లి శ్రీనివాసులు మరియు ఉపాధ్యాయ బృందం ఈరోజు ఈర్లపల్లి గ్రామం మరియు ఈర్లపల్లి తండాలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యతను వివరించారు. ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సరైన విద్యా వాతావరణం, అర్హత కలిగిన ఉపాధ్యాయులు, పౌష్టికాహార వసతులు, ఐ ఎఫ్ బి ప్యానెల్ బోర్డులు డిజిటల్ క్లాస్ రూమ్స్, విశాలమైన క్రీడా మైదానం, ఉచిత పుస్తకాలు, యూనిఫాం వంటి అనేక సౌకర్యాలు ఉచితంగా అందించబడుతున్నాయని తెలియజేశారు. ముఖ్యంగా, ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రతిభను గుర్తించి సమగ్ర అభివృద్ధి కోసం కూడా ప్రత్యేక కార్యక్రమాలు, సృజనాత్మక శిక్షణలు నిర్వహించబడుతున్నాయని వివరించారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం ద్వారా వారి భవిష్యత్తు పునాదికి నాంది పలకాలని తెలిపారు.

## ఆరోగ్యం మరియు యోగా గురించి ప్రసంగం

జడ్చర్ల మే11, (నిజం చెపుతాం)ఆరోగ్యం అనేది మన జీవన శైలిలో అత్యంత ముఖ్యమైన అంశం. ఆరోగ్యం మరియుయోగా యొక్క ప్రాముఖ్యత గురించి యు పి ఎస్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మనుప్రియ రాజీవ్ నగర్ కాలనీలో అంగన్వాడి సెంటర్ ను సందర్శించి అక్కడ ఉన్నవారికిఆరోగ్యం అంటే కేవలం శారీరక ఫిట్‌నెస్ మాత్రమే కాదు, మానసిక మరియు ఆధ్యాత్మిక సంతులనం కూడా. ఈ ఆధునిక జీవన శైలిలో, ఒత్తిడి, ఆహారపు అలవాట్లు, మరియు నిద్ర లేమి మన ఆరోగ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. అయితే, యోగా ఈ సమస్యలకు ఒక అద్భుతమైన పరిష్కారం.యోగా అనేది భారతదేశం నుండి పుట్టిన పురాతన విజ్ఞానం. ఇది శరీరం, మనస్సు మరియు ఆత్మను ఏకం చేస్తుంది. ప్రతిరోజూ కొన్ని యోగాసనాలు చేయడం వల్ల శారీరక బలం, ఊపిరితిత్తుల సామర్థ్యం, మరియు మానసిక శాంతి పెరుగుతాయి.

# మచిలీపట్నంలో కురిసిన భారీ వర్షం



మచిలీపట్నం, జూన్ 11,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.కృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో భారీ వర్షం కురిసింది.బుధవారం అర్ధరాత్రి 2 గంటల నుండి తెల్ల వారు జామున ఐదు గంటలవరకు ఏక ధాటిగా వర్షం పడింది.గత పది రోజులుగా విపరీత మైన ఎండలతోనూ, ఉక్క పొత్తుతో ఉక్కిరి బిక్కిరి అయిన పట్టణ ప్రజలు ఒక్కసారిగా కురిసిన భారీ వర్షానికి కాస్త సేద తీరడానికి అవకాశం ఏర్పడింది. ఏక ధాటిగా మూడు గంటల బాటు ఉరుములు,మెరుపులుతో కూడిన వర్షం కురిసింది.భారీ వర్షం కురుస్తుండటంతో పట్టణ పరిధిలో కొన్ని చోట్ల కరెంట్ ను నిలిపివేశారు.దానితో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.వాతావరణం మబ్బులతో ఉండటం తో ప్రజలు కాస్త వూపిరి పీల్చుకున్నారు.ఇకపోతే షరా మామూలే అన్నట్లు భారీ వర్షానికి కొన్ని చోట్ల రహదారులపై వర్షపు నీరు నిలిచిపోయింది.కొన్ని చోట్ల డ్రైనేజీలు పొంగుతున్నాయి.స్థానిక కోతావారి తుళ్ళ సెంటర్ వద్ద వర్షపు నీరు రోడ్డుపై నిలిచిపోయింది.ఇక్కడ ఎప్పుడూ ఈ సమస్యే తలెత్తుతుంది.కాస్త వర్షానికి రోడ్డు మునిగిపోవాల్సిందే.వర్షం పడినప్పుడు ఈ రోడ్డు వెంబడి వెళ్లాలంటే ప్రజలకు ఇబ్బందులు తప్పవు.రోడ్డు కంటే డ్రెయినేజీ ఎత్తులో వుండటమే అందుకు కారణం. ఎన్ని సార్లు విన్న వించు కున్నా ఫలితం శూన్యం అని అని ప్రజలు విమర్శిస్తున్నారు.కార్పొరేషన్ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# ట్రేడ్ క్యాంపస్ నిర్మాణానికి 25 కోట్లు: ఎంపీ ఉదయ్

**- ఫలించిన ఎంపీ ఉదయ శ్రీనివాస్ కృషి**

**- క్యాంపును త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని కేంద్ర మంత్రి హామీ**



పిఠాపురం కాంసెస్సీ యు కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్) జూన్ 11ఉప్పాడ కొత్తపల్లి మండలంలో పొన్నాడ వద్ద కాకినాడ ఎంపీ ఉదయ శ్రీనివాస్ ప్రత్యేక కృషితో నిర్మాణంలో ఉన్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ఐ ఐ ఎఫ్ టి క్యాంపు పూర్తి చేసినందుకు కేంద్ర ప్రభుత్వం 25 కోట్లు మంజూరు చేసింది. ప్రతిష్టాత్మక ఐ ఐ ఎఫ్ టి క్యాంపు 2022 అక్టోబర్ కాకినాడ జేఎన్టీయూ ప్రాంగణ భవనంలో తాత్కాలిక క్యాంపును కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్, పీయూష్ గోయల్ ప్రారంభించారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం యు కొత్తపల్లి మండలం పొన్నాడ వద్ద 25 ఎకరాల స్థలాన్ని కేటాయించింది మొత్తం ప్రాజెక్టు వేయం 229.81 కోట్లు. కాగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేరువక 50% నిధులు భరించేలా ఒప్పందాలతో నిర్మాణానికి శ్రీకారం చుట్టారుఅప్పటి వైసిపి ప్రభుత్వం నిధులు చెల్లించకపోవడంతో నిర్మాణ పనులు ఆగిపోయాయి తర్వాత కాకినాడ ఎంపీ దీన్ని ఎలాగైనా పూర్తి చేయాలని సదుద్దేశంతో గత ఏడాది నవంబర్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ కు లేఖ రాసి విధుల మంజూరు కి సహకరించాలని కోరారుదీంతోపాటు కేంద్రంలో ఎప్పటికప్పుడు సంబంధిత మంత్రిత్వ ప్రతినిధులకు నిధుల పట్ల ఒత్తిడి తేవడంతో కేంద్ర ప్రభుత్వం తొలి విడతగా 25 కోట్లు మంజూరుకు కేంద్ర అంగీకరించినట్లు ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వ వాటా నిధులతో పాటు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు కూడా తీసుకొచ్చి త్వరలోనే క్యాంపు భవనాలను పూర్తి చేస్తామని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ తెలిపారు

# కార్డెన్ సెర్చ్ 48 ద్విచక్ర వాహనాలు సీజ్





**- ఈరోజు ఉదయం సర్కిల్ ఎస్ఐలు కలిసి విస్తృత తనికీ**

**- 48 ద్విచక్రవాహనాలు రెండు ఆటోలు సీజ్: సీఐ శ్రీనివాస్**

పిఠాపురం కాంసెస్సీ క్యూ కొత్తపల్లి మండలం (నిజం రిపోర్టర్) జూన్ 11ఈరోజు అనగా ది.వి. 11.06.2025 తేదీ తెల్లవారు జామున ఉప్పాడ కొత్తపల్లి మండలం, మూలపేటలో కాకినాడ ఎస్పీ బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశానుసారం మూలపేట ఏరియాలో సీఐ పిఠాపురం వారి సర్కిల్ ఎస్ఐలు మరియు సిబ్బందితో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించి సదరు ఏరియాలో అనుమానితులను తనిఖీ చేసి మరియు వారి వద్ద నుండి సరైన పత్రాలు లేని సుమారు 48 ద్విచక్ర వాహనాలను, 2 ఆటోలను సీజ్ చేసినారు అదేవిధంగా 20 లీటర్ల నాటు సారా సీజ్ చేసి కేసు నమోదు చేయడమైనది. కార్డునన్ సెర్చ్ అనంతరం సిఐ పిఠాపురం గారు అక్కడే ప్రజలతో మాట్లాడి ఎవరైనా కొత్త వ్యక్తులు/అనుమానితులు కనిపించిన, ఏదైనా అసాంఘిక చర్యలు జరిగిన వెనువెంటనే ఉప్పాడ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని, అదేవిధంగా అక్కడ నివాసం ఉండే ఇంటి యజమానులు, కొత్త వ్యక్తులకు ఎవరికైనా ఇల్లు అద్దెకిచ్చేటప్పుడు వారి యొక్క వివరాలను పూర్తిగా తెలుసుకోవాలని సూచించారు.

# మిలిటరీ ముట్టడిలో లాస్ ఏంజల్స్ నగరం

, ప్రపంచ సినిమా హాలీవుడ్ రాజధాని లాస్ ఏంజల్స్. ఇప్పుడు ఈ నగరంపై ముట్టడికి అమెరికా మిలిటరీలోని నేషనల్ గార్డ్స్, మెరైన్లను అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ దించాడు. 1965లో పౌరహక్కుల ప్రదర్శకులను అడ్డుకొనేందుకు అలబామా రాష్ట్రానికి అక్కడి ప్రభుత్వ అనుమతి లేకుండా నాటి అధ్యక్షుడు లిండన్ జాన్సన్ కూడా ఇదే మాదిరి మిలిటరీని పంపాడు, ఆ తరువాత ఇదే ప్రథమం. అక్రమ వలసదారులను ఏరివేసే పేరుతో ఇమ్మిగ్రేషన్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ (ఐసిఇ) సిబ్బంది నగరమంతటా వందలాది మందిని అరెస్టు చేయటాన్ని జనం నిరసిస్తున్నారు. తమ అధికారాన్ని అతిక్రమించి మిలిటరీని దించటాన్ని కాలిఫోర్నియా రాష్ట్ర గవర్నర్ న్యూసమ్ కోర్టులో సవాలు చేశాడు. తమ అధ్యక్షుడు వెనక్కు తగ్గేది లేదని ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ మరింతగా రెచ్చగొడుతూ ప్రకటించాడు. విదేశీ వ్యతిరేకత, ఉన్మాదాలను రెచ్చగొడుతున్నారు. స్థానికంగా ఎక్కడైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినపుడు అమెరికాలో మిలిటరీని దించటం అసాధారణం. అలాంటిది కేవలం నిరసన ప్రదర్శనలు జరిగిన వెంటనే ట్రంప్ తీసుకున్న ఈ అసాధారణ చర్య ఏ పరిణామాలకు దారితీస్తుందో చూడాల్సి ఉంది.ట్రంప్ 'ప్రాజెక్టు 2025' పేరుతో అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల్లో భాగంగా అధికారంలోకి రాగానే అనేక అంశాల్లో వేలు పెట్టాడు. అక్రమంగా వలస వచ్చిన వారిని స్వదేశాలకు పంపాలి. లేకపోతే అరెస్టు చేసి జైల్లో పెట్టాలని ఇచ్చిన ఆదేశాలతో లాస్ ఏంజల్స్ నగరం ఇప్పుడు ఆందోళనలతో అట్టుడుకుతోంది. న్యూయార్క్ నగరంలో వలస వచ్చిన కుటుంబాలకు చెందిన వారు 59 లక్షల మంది ఉండగా తరువాత 44 లక్షల మందితో ఈ నగరం ఉంది. మొత్తం జనాభాలో వీరు 33 శాతం మంది. కొద్ది రోజులుగా అక్రమ వలసదారుల పేరుతో కొంత మందిని అరెస్టు చేసి జైల్లో పెట్టటంతో వారంతా వీధుల్లోకి వస్తున్నారు. వారిని అదుపు చేసేందుకు ట్రంప్ సర్కార్ మిలిటరీని పంపింది. వలసదారులు శత్రు దేశాల మాదిరి లాస్ ఏంజల్స్‌ను ఆక్రమించుకున్నట్లుగా చిత్రించి నగరాన్ని విముక్తి చేయాలని ట్రంప్ ఆదేశించాడు. ఒకనాడు గొప్ప నగరంగా విలసిల్లిన దానిని విదేశీ చొరబాటుదార్లు, నేరగాళ్లు ఆక్రమించినట్లు ట్రంప్ వర్ణించాడు. అక్రమ వలసదారులుగా చెబుతున్నవారు అమెరికాలో కోట్లాది మంది ఉన్నారు. అక్కడ తలెత్తిన ఆర్థిక, ఉపాధి సమస్యలను పరిష్కరించటంలో విఫలమైన పాలకులు వలస వచ్చిన వారే అన్నింటికీ కారణమంటూ విద్వేషాన్ని రెచ్చగొడుతున్నారు, వారిలో ట్రంప్ ముందున్నాడు. ఐరోపా దేశాలలో కూడా ఇదే ధోరణి, ఎన్నికల సమస్యగా ఉంది.ప్రస్తుతం లాస్ ఏంజల్స్‌లో పరిస్థితి ఉద్రిక్తంగా ఉంది, అణచివేత ఏ రూపం తీసుకుంటుందో, దానికి ప్రతిఘటనలో ఏం జరుగుతుందో చూడాల్సి ఉంది. చౌకగా పని చేయించుకొని లాభాలు పొందేందుకు అమెరికా వాణిజ్య, పారిశ్రామిక సంస్థలు, వ్యవసాయ క్షేత్రాల వారు వలసలను ప్రోత్సహించారు. చట్టబద్ధంగా వచ్చిన వారితో పాటు అక్రమంగా వచ్చిన వారిని చూసీచూడనట్లు అధికార యంత్రాంగం వ్యవహరించింది. ఆర్థిక వ్యవస్థలో వారి పాత్ర తక్కువేమీ కాదు. వ్యవసాయం, సేవారంగం, నిర్మాణ రంగాలలో వారి పాత్ర పెద్దది. అధికారికంగా నమోదు కాని వారి సంఖ్య గురించి అంచనాలు మాత్రమే, కోటి మందికి పైగా ఉంటారని ఒక అంచనా. శ్రామిక శక్తిలో రికార్డుల్లో నమోదు కాని వారితో సహా విదేశాల్లో జన్మించిన కార్మికులు 18.6 శాతం (2.91 కోట్ల మంది) అని 2023 కార్మిక శాఖ వివరాలు తెలిపాయి.అంతకు ముందు ఏడాది 18.1 శాతం ఉన్నారు. వీరిలో 47.6 శాతం మంది మెక్సికో, ఇతర లాటిన్ అమెరికా దేశాల నుంచి వచ్చిన వారు కాగా 25.1 శాతం ఆసియా ఖండం

# కొత్తగా మంజూరైన వాటికి శంకుస్థాపన...



కాకినాడ, జూన్ 11 (నిజం ప్రతినిధి):రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పూర్తైన పనులను ప్రారంభించు కోవడం, కొత్తగా మంజూరైన వాటికి శంఖుస్థాపనలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అన్నారు. బుధవారం కాకినాడ రూరల్ నియోజకవర్గం, కాకినాడ రూరల్ మండలం సర్పవరం గ్రామంలో భావనారాయణ స్వామి దేవస్థానం నుంచి వాడపల్లి సత్యనారాయణ చేను వరకు, అక్కడ నుంచి సత్తెమ్మ తల్లి గుడి వరకు, తుమ్మలపల్లి అమ్మిరాజు చేను నుంచి జాతీయ రహదారి 216 కాకినాడ బైపాస్ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.98 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో చేపట్టిన పనులకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా జిల్లాలో ఇప్పటి వరకు చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి పనులు పూర్తై ప్రారంభోత్సవాలకు సిద్ధంగా ఉన్న వాటిని ప్రారంభించు కోవడం, కొత్తగా మంజూరైన పనులకు శంఖుస్థాపనలు చేయడం జరుగుతుందన్నారు. ఈ విధంగా జిల్లా వ్యాప్తంగా సుమారుగా 200 పనులను నేడు గౌరవ శాసనసభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు సమక్షంలో పండుగ వాతావరణంలో ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు నిర్వహిస్తున్నమన్నారు. కాకినాడ రూరల్ నియోజకవర్గాని సంబంధించి సర్పవరం ఆరు గ్రామాల ప్రజలకు ఉపయోగపడే దాదాపు రెండు కిలో మీటర్ల పొడవైన సీసీ రోడ్లు నిర్మాణం జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ మాట్లాడుతూ..ఒక సంవత్సరం కాలంగా రాష్ట్రంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో అభివృద్ధిని పరుగులు పట్టించారన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడం ద్వారా నేడు గర్వంగా ప్రజల్లోకి వెళ్ళగలుగుతున్నామని ఆయన తెలిపారు. కాకినాడ రూరల్ నియోజకవర్గంలో గత సంవత్సర కాలంలో సుమారుగా 370 సీసీ రోడ్లు, ఇరిగేషన్ కాలవల పనులు పెద్ద ఎత్తున చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ఇంతవరకు ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు దరఖాస్తు చేసుకున్న 15 రోజుల్లోనే ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) కింద ఆర్థిక సహాయం సీఎం చంద్రబాబు నాయుడు అందిస్తున్నారని ఆయన తెలిపారు. అదేవిధంగా మీని గోకులాలు, పశువులకు నీటి తొట్టెలు నిర్మించుకోవడం జరిగిందన్నారు. ప్రాముఖ్యంగా నేడు శంకుస్థాపన చేసిన సీసీ రోడ్డు ప్రఖ్యాతిగాంచిన భవనారాయణ స్వామి దేవస్థానానికి జాతీయ రహదారి అనుసంధానం చేసే ఉద్దేశంతో నిర్మాణం చేపట్టామన్నారు. భవిష్యత్తులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. కార్యక్రమంలో డ్వామా పీడీ ఎ వెంకటలక్ష్మి, కాకినాడ ఆర్డీవో ఎస్. మల్లి బాబు, కాకినాడ రూరల్ మండలం తహసీల్దార్ తహసీల్దార్ ఎస్ఎల్ఎన్ కూమారి, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# కాకినాడ జిల్లా ఇన్చార్జి (డి సి ఓ) గా బాధ్యతలు స్వీకరించిన కుమార్

కాకినాడ, జూన్ 11 (నిజం ప్రతినిధి):బుధవారం కాకినాడ జిల్లా ఇన్చార్జ్ డి సి ఓ గా బాధ్యతలు స్వీకరించిన పిబిఎంఎం కుమార్ గారికి అభినందనలు తెలియజేసిన ఏపీసిఎస్ఏ అమరావతి జిల్లా కమిటీ సభ్యులు మరియు డి సి ఓ ఆఫీసు సూపర్డెంట్లు మరియు సిబ్బంది. ఇప్పటివరకు డిసిఓ గా పని చేసిన జి వెంకటకృష్ణ గారు బదిలీపై కర్నూలు వెళ్ళినందున వారి స్థానంలో కాకినాడ జిల్లా డిసి ఏవోగా పనిచేస్తున్న పిబిఎంఎం కుమార్ గారిని ఇన్చార్జ డిసిఒగా సహకార కమిషనర్ నియమించడం జరిగింది.



# సిసి రోడ్ ప్రారంభోత్సవంలో బాపట్ల ఎమ్మెల్యే

బాపట్ల (నిజం చెపుతాం )బాపట్ల మండలం ఆసోదివారి పాలెం గ్రామపంచాయతీ హన్ మాన్ నగర్ లో సిసి రోడ్ ప్రారంభోత్సవం చేసిన బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు గారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కావూరి శ్రీనివాసరెడ్డి, తాసిల్దార్ సలీమా,ఎంపిడీఓ బాబురావు,ఈఒపి ఆర్.డి.శ్రీనివాసరావు,ఎఈ మోహన్ రావు మరియు గ్రామస్తులుహాపాల్గొన్నారు. ఎన్నో సంవత్సరాలగా రహదారులు లేకపోవడం వల్ల ఇబ్బందులను గుర్తించి రోడ్డు నిర్మాణాని పూర్తి చేయటం పట్ల ప్రజలు తమ హర్షాన్ని వ్యక్తం చేస్తూ పూలమాలలతో అభినందించారు మాటలు మనిషి కాదు ప్రజల కష్టాలు గుర్తించి పనిచేసే మనిషి మా నరేంద్ర వర్మ రాజు అంటున్న ప్రజలు పలువురు గ్రామస్తులు మాట్లాడటం జరిగింది



# భూభారతితో భూ సమస్యలు పరిష్కారం...

**- జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 11 (నిజం చెపుతాం)భూభారతి కొత్త రెవెన్యూ చట్టంలో భూ సమస్యలు పరిష్కారం అవుతాయని వనపర్తి జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారము ఏదుల మండలం రేకులపల్లిలో తాసిల్దార్ మల్లికార్జున్ రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సర్వే నెంబర్ 1 లో ఉన్న పాత రిజిస్ట్రేషన్ లో రైతులను స్వయంగా ఒక్కొక్కరిని పరిస్థితుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అక్కడ రైతులు ఎక్కువ శాతం సర్వేనెంబర్ 1, 2, 3 ,4 ,169, 180, 227, 228 నెంబర్లలో అసలైన రైతులకు పట్టాలు లేవని వేరే రైతుల పేరిట ఎక్కువ శాతం ఉన్నాయని వివరించారు. ఇట్టి విషయంపై తాసిల్దార్ కు ఇట్టి లిస్టును పరిశీలించి సర్వేయర్ తో కలిసి మోకాపై లేని వారికి నోటీసులు ఇచ్చి వారిని తొలగించి,పట్టా లేని వారికి భూమి నమోదు చేయుటకు ప్రపోజల్ పంపమని ఆదేశించారు. అలాగే ఇట్టి ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని రైతులు ఆందోళన చెందవద్దని తెలిపారు. కార్యక్రమంలో గిర్దావరి భాస్కర్ రెడ్డి, జేఏలు యాదగిరి, భరత్, రికార్డు అసిస్టెంట్లు రమేష్, ఆపరేటర్ వినయ్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

# భూభారత్ చట్టం లో రెవిన్యూసదస్సులు

హుజూర్నగర్ జూన్ 11 నిజం చెపుతాం న్యూస్ హుజూర్నగర్ మండలం లింగగిరి లో ఆఖరి రోజు ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారతి రెవెన్యూ సదస్సు నిర్వహించడం జరిగినది. ఈరోజు జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వంకొత్తగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టంలో భాగంగా రైతులకు భూ సమస్యలు ఏమైనా ఉన్న పట్టా కాని భూములు ఉన్న అగ్రిమెంట్లు కొని పట్టాకాని యెడల వాటిని ఇప్పుడు దరఖాస్తులు చేసుకుంటే 45 రోజులలో పరిశీలించి మీకు పట్టా చేస్తాము అని అన్నారు ఈరోజు 147 దరఖాస్తులు వచ్చినవి వాటిని పరిశీలించి మీకు సమాచారం తెలియజేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్డిఓ తోపాటు ఎంపీడీవో లావణ్య డిటి నాగేందర్ ఆర్ ఐ శ్రీనివాస్ రికార్డ్ అసిస్టెంట్లు మేకపోతుల శ్రీను విజయలక్ష్మి నాగమ్మ విజయ్ కుమార్ మరియు గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు అత్యధికంగా పాల్గొని సభను విజయవంతం చేసినారు

# మానవ సేవమే మాదవ సేవ....














మనలో చాలా మందికి సామాజిక సేవ చేయాలనే తపన ఉంటుంది. కానీ వివిద కారణాల రీత్యా, నగరాలలో ఉండే యాంత్రిక జీవన ప్రభావం వల్ల ఏమి చేయలేక పోయామని బాధ పడుతుంటారు. మరి కొందరిలో అది కార్య రూపం దాలుస్తుంది. ఆర్థిక సంబందాలతో ముడిపడిన మనిషిగా కాకుండా మానవతా దృకృతం కలిగిన వ్యక్తిగా సమాజ సేవే లక్ష్యంగా తన సత్తాను చాటుతూ ముందుకు సాగుతోంది. కుల వృత్తి చేసుకుంటూ ఒక సదాశయం కోసం ఆవిర్భవించిన సామాజిక సంస్థే కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితి తన సేవలను మారుమూల ప్రాంతాలతో పాటు, పట్టణ, జంటనగరాలలో సైతం తన సేవలను విస్తరిస్తూ పలువురి ప్రముఖుల ప్రశంసలు పోందుతుంది. సమైక్యేతతో పాటు... పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతూ ఓ ప్రత్యేకతను చాటుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు అశ్విని ఆంజనేయులుఅతనిది మధ్యతరగతి కుటుంబం అయినా తోచినంతగా సమాజ సేవ చేయాలనే తపన మానవ సేవమే మాదవ సేవగా బావించి వివిద సామాజిక సేవలకు శ్రీకారం చుట్టారు. సరూర్నగర్ మండలం చైతన్య నగర్ కాలనీకి చెందిన అశ్విని ఆంజనేయులు. ఇతని స్వస్థలం మహబూబ్నగర్ జిల్లా హన్వాడ మండలం పెద్ద దర్పల్లి. తల్లి దండ్రులు వాయిధ్య కళాకారుడు అయిన అశ్విని నర్సయ్య, ఆశమ్మల కనిష్ఠ పుత్రుడు అశ్విని ఆంజనేయులు వనస్థలిపురంలో క్షౌరశాలను నిర్వహిస్తున్నారు. కుల వృత్తి చేసుకుంటూనే" వీలు దొరికినప్పుడల్లా ప్రజాసేవలో పాల్గొంటున్నారు. సమాజంలోని రుహ్మతలను రూపు మాపెందుకు నడుం బిగించింది. 2011 లో వచ్చిన సందర్భం ఓ వ్యక్తిని ఆలోచింప జేసింది. ఆ వ్యక్తి అశ్విని ఆంజనేయులుఈ జీవితం శాశ్వతం కాదు. ఎంత డబ్బు సంపాదించినా ఏదో ఒక రోజు ఈ దేహన్ని, ప్రపంచాన్ని నమ్ముకున్న వాళ్ళను వది%న% వెళ్ళ తప్పదు అన్న నిజాన్ని గ్రహించిన అతడి ఆలోచన జీవితంలో ఏదో సాదించాలన్న దిశ సాగింది. ఆ ఆలోచనకు ప్రతి రూపంగా నాయీ బ్రాహ్మణ కుల మార్గదర్శి బిహార్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ కర్పూరి ఠాకూర్ ను స్పూర్తి తీసుకోని 2011 లో కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితిని స్థాపించారు. వృత్తి రూపంగా అంచెలంచెలుగా ఎదగాలంటే ఎంతో ఓర్పు అవసరం... అంతకు మించి ఎదుటి వారి పట్లు సానుకూలంగా వ్యవహరించడం అతి ముఖ్యం. ఇలా అన్నింటా సర్దుకు పోతూ క్షౌర వృత్తిలో అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రజాసేవే పరమావదిగా బావిస్తున్న క్షౌర వృత్తి దారుడు అశ్విని ఆంజనేయులు. ఆయన విదార్థి దశనుంచే సామాజిక సేవలో పాల్గొంటూ అందరి మన్ననలు పోందుతున్నారు. ఈయన ఒక వైపు క్షౌర వృత్తిలో రాణిస్తూ, మరో వైపు, సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు. మన సమాజం కోసం బాధ్యతాయుతమైన కర్తవ్యాన్ని నిర్వర్తించినప్పుడే సమాజం పురోభివృద్ది సాగిస్తుందని గుర్తించి అనేక సామాజిక చైతన్య కార్యక్రమాలు చేపడు తున్నారు. ప్లాస్టిక్ వినియోగంతో కలిగే అనర్థాలను ప్రజలను వివరించారు. నేత్ర దానంపై ఉన్న అపోహలను తోలగించటానికి ప్రతేసిక శిబిరాలను ఏర్పాటు చేసి వైద్యులచే అవగాహన కల్పంచారు. కంటి, దంత వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి పేదలకు ఉచిత వైద్యం అందేలా కృషి చేశారు. ఓటు హక్కు వినియోగంపై ప్లకార్డులతో అవగాహన కల్పించడం, దూమపానంతో కలిగే అనర్థాల గురించి కరపత్రాలను పంపిణి చేసి ప్రజా చైతన్యం కల్పిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటడం, పారిశుద్ధ కార్యక్రమాలు, పేదలకు దుస్తుల పంపిణి, ప్రముఖుల జన్మ దినోత్సవాల సందర్భంగా పాలు, హడ్లు, ఫాదర్స్ డే, మదర్స్ డే సందర్భంగా పలువురు తల్లిదండ్రులను సన్మానించడం, బాలల దినోత్సవం పురస్కరించుకోని విద్యార్థీలకు బహుమతులు ప్రకటించడం, నేత్ర దాన అంగీకార పత్రాలపై సంతకాలు చేసి రెడ్ క్రాస్ సంస్థకు సమర్పించారు. ప్రముఖుల దినోత్సవాల సందర్భంగా అన్న దానం చేయడం, హైద్రాబాద్ నగరంలో పలు అనాథ ఆశ్రమాలలో విద్యార్థలకు, వృద్దులకు ప్రితి ముగళ వారము ఉచితంగా హెయిర్ కటింగ్ శిబిరాలు నిర్వహించడం ఇలా పలు సామాజిక సేవా కార్య క్రమాలలో ముందు కెళుతున్న కర్పూరి ఠాకూర్ సామాజిక సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు అశ్విని ఆంజనేయులు అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు

### .-: అవార్డులు :-

2015 జిల్లా స్థాయి ఉత్తమ సేవా పురస్కారం మహబూబ్నగర్ కలెక్టర్ శ్రీదేవి గారిచే, 2017 రాష్ట్ర స్థాయి ఎన్. టి. ఆర్ ఎక్సెన్స్ అవార్డు ప్రదానం సుందరరు. విజ్ఞాన్' కేంఏంలో, 2018 సావిత్రి బాయి పూలే రాష్ట్ర స్థాయి అవార్డు వరంగల్ లో, 208 ఉత్తమ సేవా పురస్కారం మహబుబ్ నగర్ జిల్లా కేంద్రంలో, 2019 రాష్ట్ర స్థాయి స్పూర్తి రతం సేవా అవార్డు గారోషమ్య గారి చేతుల మీదుగా రవింద్ర బారతిలో, 2022 హైద్రాబాద్ జిల్లా కలెక్టర్ ఎ. శర్మన్ గారి చే సేవా పురస్కారం, 2024 విశిష్ట ప్రతిభ సేవా రత్న అవార్డు జస్టిస్ జి. చంద్రయ్య గారి చేతుల మీదుగా, 2024 తెలుగు ఫ్రైడ్ అవార్డు 2024 ఉగాది పురస్కారం ఉప్పల శ్రీనివాన్ గుప్తా చెతుల మీదుగా.

# పెట్టుబడిదారీ వ్యవస్థ-కొనసాగుతున్న అభూత కల్పనలు

ఆర్థికవేత్తలు పెట్టుబడిదారీ వ్యవస్థ గురించి అభూత కల్పనలు చాలానే అల్లారు. అటువంటి కల్పనలలో డేవిడ్ రికార్డో అల్లినది రెండు శతాబ్దాలకు పైనే కొనసాగింది. యంత్రాలను ప్రవేశ పెట్టడాన్ని మొదట్లో చాలా ఉత్సాహంగా ఆహ్వానించినవాడు రికార్డో. అతని కాలంలో కార్మిక సంఘాలు%ౌ%యంత్రాల ప్రవేశం వల్ల నిరుద్యోగం పెరుగుతుందని చేసిన వాదనలన్నింటినీ అతడు తోసిపుచ్చాడు. "ఆర్థిక సూత్రాలు" అన్న అతడి గ్రంథం మూడవ ప్రచురణలో మాత్రం ఒక అధ్యాయాన్ని ప్రత్యేకంగా యంత్రాల గురించి అదనంగా చేర్చాడు. అందులో యంత్రాల ప్రవేశం వల్ల నిరుద్యోగం పెరుగుతుందని రికార్డో అంగీకరించాడు. ఐతే, అది తాత్కాలికమేనని, యంత్రాల వల్ల లాభాల రేటు పెరుగుతుంది కనుక సంపద పోగు పడడానికి, వృద్ధి వేగవంతం కావడానికి అది తోడ్పడుతుందని, దీర్ఘకాలంలో దాని వలన మరిన్ని ఎక్కువ ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని వాదించాడు. రికార్డో వాదనను కార్ల్‌మార్క్స్ తన "అదనపు విలువ సిద్ధాంతం"లో చాలా నిశితంగా విమర్శించాడు. రికార్డో వాదన పలు కారణాల రీత్యా తప్పు అని స్పష్టం చేశాడు. మొదటిది: రికార్డో యంత్రాలను ప్రవేశ పెట్టడం అనేది ఏదో ఒకసారి మాత్రమే జరిగే ప్రక్రియగా పరిగణించాడు. కాని పెట్టుబడిదారీ సమాజంలో సాంకేతిక మార్పులు అనేవి నిరంతరం జరిగే ప్రక్రియ. ఒక స్థాయి యంత్రాలకు బదులు మరొక స్థాయి యంత్రాలను తరచూ ప్రవేశ పెడుతూనే వుంటారు. అటువంటి సాంకేతిక పురోగతి ఫలితంగా లాభాల రేటు, సంపద పోగుబడడం అనేది పెరుగుతూనే వుంటుంది. అందుచేత అటువంటి యాంత్రీకరణ ఫలితంగా అందరికీ ఉపాధి కల్పించే పరిస్థితి అంతకంతకూ దూరమైపోతూ వుంటుంది. రెండవది: సే సూత్రం చెల్లుబాటు అవుతుందని రికార్డో భావించి దాని ప్రాతిపదికన తన వాదనను రూపొందించాడు. ఆ సూత్రం ప్రకారం "స్థూల డిమాండ్‌కు ఏనాడూ కొరత ఉండదు. పెట్టుబడిదారుల వద్ద పోగుబడిన సంపదనంతటినీ మళ్ళీ పెట్టుబడుల రూపంలో పెడతారు గనుక పోగుబడే సంపద పెరిగిన మేరకు పెట్టుబడులూ పెరుగుతూ పోతాయి, దాని వలన అదనపు ఉపాధి అవకాశాలూ పెరుగుతూ పోతాయి. మార్కెట్ పెరుగుదలను అనుసరించి పెట్టుబడులు ఉండవు. ఎందుకంటే సంపదను డబ్బు రూపంలో దాచుకునేందుకు ఎవరూ సిద్ధంగా ఉండరు. అందువలన ఆ సంపద యావత్తూ పెట్టుబడులుగా మార్కెట్ లోకి ప్రవేశిస్తుంది. దాని వలన ఉపాధీ పెరుగుతుంది. డిమాండ్ కూడా పెరుగుతుంది." ఐతే ఈ వాదన అవాస్తవికమేగాక, తార్కికంగా కూడా చెల్లదు. పెట్టుబడి ఎప్పుడూ మార్కెట్ పెరుగుదలను బట్టి ఉంటుంది అన్న వాస్తవాన్ని మనం గుర్తించినప్పుడు యంత్రాల ప్రవేశం కారణంగా కార్మికుల వేతనాల కోసం అంతవరకూ వెచ్చించిన సొమ్ము తగ్గి లాభాలు పెరుగుతాయి. అదే సమయంలో లాభాలు పెరిగే రేటు తగ్గుతుంది. ఎలాగో చూద్దాం. యంత్రాల ప్రవేశం ఫలితంగా వెంటనే నిరుద్యోగం పెరుగుతుంది. శ్రామిక ఉత్పాదకత పెరుగుతుంది కాని వేతనాల ఖర్చు మాత్రం పెరగదు. అందువలన వేతనాలకు చేసే ఖర్చు తగ్గి లాభాలు పెరుగుతాయి. కార్మికుల వేతనాలను వారు దాదాపు పూర్తిగా ఖర్చు చేస్తారు. కాని లాభాల్లో ఒక చిన్న భాగాన్ని మాత్రమే యజమానులు ఖర్చు చేస్తారు. అందువలన మొత్తం ఆదాయంతో పోల్చినప్పుడు మొత్తం వినిమయం తగ్గుతుంది. దాని వలన సరుకులు చెల్లుబాటు కాకుండా మిగిలిపోతాయి. అధికోత్పత్తి స్థితి ఏర్పడుతుంది. దాని ఫలితంగా వాస్తవంగా సంపద పోగుబడే రేటు తగ్గిపోతుంది. యంత్రాలను ప్రవేశ పెట్టడం వలన అంతిమంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్న రికార్డో వాదనకు భిన్నంగా, వాస్తవానికి ఆ యాంత్రీకరణ ఉపాధి అవకాశాల పెరుగుదలను దెబ్బ తీస్తుంది. ఏదైనా ప్రత్యేక కాలాల్లో కొత్త యంత్రాలను వేటినీ ప్రవేశ పెట్టకుండా పాత స్థాయి యంత్రాలనే కొనసాగించినప్పుడు నిరుద్యోగం తగ్గవచ్చు. కాని అందుకు తొలుత చేపట్టిన యాంత్రీకరణ ఎంతమాత్రమూ కారణం కాదు. యాంత్రీకరణ కారణంగా ఎన్ని ఉద్యోగాలు పోయాయో వాటిరకూ అయినా తిరిగి కల్పించడం అనేది కొంతకాలం దాటిన తర్వాత కూడా జరగదు. రికార్డో చిత్రించిన ఈ పెట్టుబడిదారీ రూపం పెట్టుబడిదారీ విధానానికి ప్రమాణంగా నేటికీ ఆమోదించబడుతోంది. మొదట్లో ఎన్ని ఇబ్బందులు, కష్టాలు ఎదురైనా, అంతిమంగా పెట్టుబడిదారీ వ్యవస్థ అందరికీ సౌభాగ్యాన్ని అందిస్తుంది అని నమ్ముతూంటారు. ఐతే ఇది ఏమాత్రమూ వాస్తవం కాదు. పెట్టుబడిదారీ విధానం ప్రవేశపెట్టినప్పుడు తలెత్తే ఇబ్బందులను, కష్టాలను తర్వాత కాలంలో లేకుండా చేయగల ఏర్పాటు ఏదీ పెట్టుబడిదారీ విధానంలో లేనే లేదు. ఇక్కడ ఒక ప్రశ్న రావొచ్చు. ప్రపంచంలో పెట్టుబడిదారీ విధానం మొదట ప్రారంభం అయిన పశ్చిమ యూరప్ దేశాలలో ప్రజల జీవన పరిస్థితులు ప్రారంభం నాటికన్నా తర్వాత కాలంలో వాస్తవంగా చాలా మెరుగుపడ్డాయి కదా? ఇదెలా జరిగింది? పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి జరిగిన చారిత్రిక సందర్భాలు రెండు ఉన్నాయి. వాటిని పరిశీలిస్తే ఈ ప్రశ్నకు సమాధానం దొరుకుతుంది. మొదటిది: యూరప్ నుంచి చాలా భారీ సంఖ్యలో కెనడా, అమెరికా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, దక్షిణాఫ్రికా వంటి ఉష్ణ, సమశీతోష్ణ మండలాలకు వలసలు పోయారు. ఈ దేశాలన్నీ వారి ఆక్రమణకు గురయ్యాయి. వారంతా అక్కడే స్థిరపడ్డారు. ఆ తర్వాత కాలంలో యూరప్ నుంచి ఇండియా, చైనా, ఇండోనేషియా, ఇండో-చైనా వంటి దేశాలకు పోయినవారు వాటిని తమ వలసలుగా మార్చుకున్నారు. మొదటి దశలో వలసలు పోయిన ప్రదేశాల్లో భూములను ఆక్రమించుకున్నారు. వాటిని సాగు చేయసాగారు. అప్పుడు యూరప్‌లో ఉండిపోయిన కార్మికుల కనీస వేతనాల స్థాయి పెరిగింది. నిరుద్యోగమూ తగ్గింది. ఆ విధంగా ఈ వలసలు యూరప్‌లో యాంత్రీకరణ దుష్ఫలితాలైన నిరుద్యోగం వంటివి కొనసాగకుండా చేయగలిగాయి. యూరప్ జనాభాతో పోల్చితే అక్కడి నుండి జరిగిన వలసల స్థాయి చాలా ఎక్కువ. దాదాపు 19వ శతాబ్దం అంతా, మొదటి ప్రపంచ యుద్ధం మొదలయ్యే దాకా, యూరప్ నుండి వలసలు పోతూనే వున్నారు. వారు దాదాపు 5 కోట్ల మంది! బ్రిటన్ వంటి దేశంలోనైతే దేశ జనాభా వృద్ధి ఏటేటా ఎంత ఉండేదో, దాదాపు అందులో సగం మేరకు వలసలు ఉండేవి. ఇటువంటి స్థాయిలో వలసలు పోవడం, అది కూడా దీర్ఘకాలం పాటు కొనసాగడం వలన యూరప్ దేశాల్లో కార్మికులకు చాలా డిమాండ్ ఉండేది. ఆ దేశాలు యాంత్రీకరణ కారణంగా ఏర్పడిన నిరుద్యోగాన్నంతటినీ వలసల రూపంలో ఎగుమతి చేసేశాయని చెప్పవచ్చు. ఇది తమ తమ దేశాల హద్దులను దాటిపోయి ఇతర ప్రదేశాలను ఆక్రమించుకోవడం కారణంగా జరిగిన పరిణామమే తప్ప అంతర్గతంగా ఆ యా దేశాల్లోని పెట్టుబడిదారీ వ్యవస్థ పరిష్కరించినది కాదు. ఇక రెండవ కారణం: తాము జయించి వలసలుగా మార్చుకున్న ఇండియా వంటి దేశాలలో స్థానికంగా ఉన్న పరిశ్రమలను నాశనం చేసి సామ్రాజ్యవాద దేశాలు తమ ఉత్పత్తులను ఆ వలస దేశాల మార్కెట్లలో ప్రవేశ పెట్టడం జరిగింది. అందువలన తమ స్వంత దేశాల్లో యాంత్రీకరణ కారణంగా తలెత్తే నిరుద్యోగాన్ని దేశీయ ఆర్థిక వ్యవస్థ ద్వారా గాక, ఇతర దేశాల్లో మార్కెట్లను ఆక్రమించడం ద్వారా పరిష్కరించుకున్నారు. ఇప్పటికీ మూడవ ప్రపంచ దేశాలలోని భారీ నిరుద్యోగాన్ని తమ స్వంత లాభాలను పెంచుకోడానికి వాడుకుంటూనే వున్నారు. ఈ విధంగా పశ్చిమ దేశాల్లో యాంత్రీకరణ ఫలితంగా తలెత్తిన నిరుద్యోగాన్ని వలసలకు పోవడం ద్వారా, కొన్ని దేశాలను వలసలుగా మార్చి దోపిడీ చేయడం ద్వారా పరిష్కరించుకున్నారన్న చారిత్రిక కారణాలను పరిశీలించకుండా, ఆ పశ్చిమ దేశాల ఆర్థిక వ్యవస్థలలో యాంత్రీకరణ పర్యవసానాలను అక్కడి వరకే పరిశీలించడం వలన మనకు తప్పుడు నిర్ధారణలు వస్తాయి. ఆ దేశాల్లో యాంత్రీకరణ ఫలితంగా ఏర్పడిన నిరుద్యోగం తర్వాత కాలంలో అదృశ్యమైపోయినట్లే మన దేశంలో కూడా జరుగుతుందన్న భ్రమ కలుగుతుంది. ప్రస్తుతం మూడవ ప్రపంచ దేశాలకు చాలా కీలకమైన సమస్య ఇది. ప్రపంచ బ్యాంక్, ఐఎంఎఫ్ అను నిత్యమూ సాగించే ప్రచారాన్ని దైవ వాక్కు లాగా స్వీకరిస్తున్నారు. మూడవ ప్రపంచ దేశాలు పెట్టుబడిదారీ విధానాన్ని ఎటువంటి పరిమితులూ, నియంత్రణలూ లేకుండా అమలు జరిపితే కాలక్రమంలో మన దేశాలు కూడా పశ్చిమ యూరప్ దేశాల మాదిరిగా సంపన్న దేశాలు అయిపోతాయన్నదే ఆ ప్రచారం. పశ్చిమ యూరప్ అనుభవాన్ని ఉదాహరణగా చూపించడం వలన వాస్తవాన్ని సక్రమంగా అర్థం చేసుకోలేని స్థితి ఏర్పడుతోంది. మన దేశంలో తొలి తరం ప్రణాళికావేత్తలు పి.సి. మహలనోబిస్ వంటి వారికి పశ్చిమ యూరప్ అభివృద్ధికి సంబంధించిన వాస్తవాలు పూర్తిగా తెలుసు. అందుకే వారు పెట్టుబడిదారీ విధానాన్ని దాని ఇష్టానికి వదిలి పెట్టలేదు. దేశం అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ నియంత్రణ తప్పనిసరిగా ఉండాలని వారు తలిచారు. అంతేకాక, చిన్న, కుటీర పరిశ్రమలను రక్షించడం ప్రభుత్వ విధానంలో భాగంగా ఉండాలని భావించారు. ఒకపక్క భారీ పరిశ్రమల స్థాపనను మహలనోబిస్ బలంగా సమర్థిస్తూనే, రెండవ పంచవర్ష ప్రణాళిక నాటికి ఆయన ఉపాధి కల్పనకు, వినిమయ వస్తువులు ఎక్కువగా అందుబాటులోకి రావడానికి వీలుగా చిన్న, కుటీర పరిశ్రమల విస్తరణ జరగాలని నిర్దేశించారు. చైనాలో కూడా ఇదే కాలంలో ఇదే విధంగా ఆలోచనలు జరిగాయి. వలస విధానం నుండి విముక్తి పొందిన మూడవ ప్రపంచ దేశాలలో ఎక్కువ చోట్ల అమలు జరిగిందిదే. ప్రస్తుతం దేశంలో ఆర్థిక విధానాల మీద చర్చ దయనీయంగా దిగజారింది. 200 సంవత్సరాల క్రితం పెట్టుబడిదారీ విధానం గురించి ప్రచారం చేసిన అభూత కల్పనలనే నేటికీ వాస్తవం అని భావిస్తూ ప్రచారం చేస్తున్నారు. మూడవ ప్రపంచ దేశాల్లో, మన దేశంతో సహా, పేదరికం తగ్గిపోయిందంటూ అబద్ధాలను ప్రచారం చేస్తూ అభూత కల్పనలను సమర్థించడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ అభూత కల్పనల నుండి ఎంత త్వరగా బైట పడితే దేశానికి అంత మంచిది.